# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక CONTACT 9948686969 9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :సోమవారం 28 ఏప్రిల్ 2025 DIGITAL EDITION


# కాంగ్రెస్ సర్కారును పడగొట్టం

## కానీ! పోలీసులూ డైరీలో రాస్కోండి





ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.పోలీసు మిత్రులకు మనవి చేస్తున్నా.. ప్రజలకు అడిగే హక్కుంటది. బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ ప్రజలకోసం ప్రశ్నిస్తుంటే.. కేసులు పెడుతున్నారు. పోలీసులు ఎందుకు ఉరుకులాడుతున్నారు. రాత్రి పోయి మీ డైరీలో రాస్కోండి. వందకు వందశాతం మళ్లీ వచ్చే బీఆర్ఎస్ గవర్నమెంటే. అడ్డుకోవడం ఎవరితరం కాదు. పోలీసులు చదువుకోలేదా? కాంగ్రెస్ ప్రజలను మోసం చేయలేదా? మీరెందుకు కేసులు పెడుతున్నారు. మేం చట్టాలను ఉల్లంఘించమని కేసీఆర్ అన్నారు.అన్యాయంగా కేసులు పెట్టినా లీగల్ సెల్ ఉంది.. న్యాయస్థానాలున్నాయి. కేసీఆర్, బీఆర్ఎస్ ఉంది. బీఆర్ఎస్ శ్రేణులు భయపడాల్సిన పనిలేదు. నేను కూడా ఊరుకోను అని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమంలో, మంచినీళ్లు ఇవ్వడంలో, కరెంటు సరఫరా చేయడంలో, పంటలకు నీళ్లు ఇవ్వడంలో, విత్తనాలు, ఎరువుల సరఫరాలో, ధాన్యం కొనుగోళ్లలో, భూముల ధరలు పెంచడంలో ఫెయిల్ అయ్యిందని కేసీఆర్ విమర్శించారు.

# కేసీఆర్ వి పగటి కలలు!

## కేసీఆర్ వ్యాఖ్యలకు మంత్రుల కౌంటర్స్




ప్రజా గొంతుక డెస్క్ ఒకప్పుడు ధనిక రాష్ట్రమైన తెలంగాణ ప్రస్తుతం సుమారు 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పుల్లో ఉన్నప్పటికీ అభివృద్ధిని, సంక్షేమాన్ని బ్యాలెన్స్ చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం సాయంత్రి వరంగల్ సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన విమర్శలకు మంత్రులు పొంగులేటి, జూపల్లి కృష్ణా రావు, సీతక్క, పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని కేసీఆర్ విలన్ అని చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. మరి తెలంగాణ ఇచ్చినందుకే కాంగ్రెస్ పార్టీని విలన్ అన్నారా అనే ప్రశ్నకు కేసీఆర్ సమాధానం చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఇచ్చినప్పుడు మీ కుటుంబం మొత్తం వెళ్లి ఆనాటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీకి సాష్టంగ నమస్కారం పెట్టుకుంది మీరు కాదా అని పొంగులేటి ప్రశ్నించారు. మరి ఇవాళ ఉన్నట్లుండి కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు విలన్ అని వ్యాఖ్యానించడం వెనుక అర్థం ఏముందని అన్నారు. కేసీఆర్ మాటలు వింటుంటే బాదేసిందని మంత్రి పొంగులేటి ఆవేదన వ్యక్తంచేశారు.

# సీఎం తో శాంతిచర్చల కమిటీ నేతల భేటీ

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ,ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని దండకారణ్యం కర్రెగుట్ట ప్రాంతంలో భద్రతా బలగాల సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. అయితే ఈ మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరిపేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ శాంతి చర్చల కమిటీ నేతలు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో సమావేశం అయ్యారు.కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించాలని ముఖ్యమంత్రిని నేతలు కోరారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌కు శాంతి చర్చల కమిటీ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, దుర్గా ప్రసాద్, జంపన్న, రవిచందర్ వినతిపత్రం అందజేశారు.





# చైనా సంచలన ప్రకటన!

ప్రజా గొంతుక డెస్క్ పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో చైనా తన మిత్రదేశమైన పాకిస్థాన్‌కు మద్దతు తెలిపింది.చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి, పాకిస్థాన్ ఉపప్రధాని విదేశాంగ మంత్రి ఇషాక్ దార్‌తో ఫోన్‌లో మాట్లాడి, పరిస్థితిని దగ్గర నుంచి గమనిస్తున్నామని తెలిపాడు.చైనా తన మద్దతు ప్రకటించింది. పాక్ యొక్క ప్రాదేశిక సమగ్రతను, భద్రతను పరిరక్షించే హక్కును పూర్తిగా మద్దతు ఇస్తున్నట్టు వాంగ్ ప్రకటించాడు. దీనితో పాటు, జరిగిన ఘటనపై తటస్థ దర్యాప్తును త్వరగా ప్రారంభించాలని కోరాడు.

# తెలంగాణ కొత్త సీఎస్‌గా కే రామకృష్ణారావు

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర కొత్త సీఎస్‌గా కే రామకృష్ణారావు నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత సీఎస్ శాంత కుమారి ఈనెల 30వ తేదీన పదవీ విరమణ చేయనున్నారు.ఆమె స్థానంలో ఆర్థిక శాఖ స్పెషల్ సీఎస్‌గా ఉన్న రామకృష్ణారావు కొత్త సీఎస్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు.రామకృష్ణారావు 1991 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ప్రభుత్వంలోనే ఆర్థిక ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా కొనసాగుతున్నారు. 2016 ఫిబ్రవరి నుంచి ఆర్థిక శాఖలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఆయన పదవీ కాలం ఈ ఏడాది ఆగస్టుతో ముగియనున్నది.పరిపాలనలో ప్రక్షాళన దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్పులు చేపట్టారు. ఈ మేరకు నిర్వహణ అవసరాల దృష్ట్యా పలువురుఐఏఎస్ అధికారులను బదిలీ చేశారు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వైస్ చైర్మన్‌గా శశాంక్ గోయల్.. ఇండస్ట్రీ %డ% ఇన్వెస్ట్‌మెంట్ సెల్ సీఈవోగా జయేశ్ రంజన్.. పరిశ్రమలు, వాణిజ్యం ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా సంజయ్ కుమార్.. పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా టీకే శ్రీదేవి.. కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా దాన కిశోర్.. ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీగా స్మితా సబర్వాల్.. పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శిగా ఇలంబర్తి.. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్.. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్‌గా కె.శశాంక.. జెన్‌కో సీఎండీగా ఎస్.హరీష్.. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సెక్రటరీ, సీఈవోగా నిఖిల.. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా సంగీత సత్యనారాయణ.. దేవాదాయశాఖ డైరెక్టర్, యాదగిరిగుట్ట ఈవోగా ఎస్.వెంకటరావు.. సెర్ప్ అదనపు సీఈవోగా పి.కాత్యాయనీదేవి నియమితులయ్యారు.



# ఎల్ ఓ సి లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గట్టు మండల పరిధిలోని చాగదోన గ్రామానికి చెందిన సంగటి గుర్రం సుధా తండ్రి గుర్రం జీవరత్నం మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2 లక్ష 25 వేలు రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, నాయకులు మాజీ సర్పంచ్లు చంద్రశేఖర్ నరసింహులు మోబిన్ రామాంజనేయులు జీవరత్నం సోదరుడు గుర్రం జయరాజు తదితరులున్నారు.

# శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం దర్శించుకున్న ప్రధాన న్యాయమూర్తి

ప్రజా గొంతుక న్యూస్ (మల్దకల్)



ఆదిశిల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఆదివారం గద్వాల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వి శ్రీనివాస్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రం చరిత్ర పుస్తకాన్ని న్యాయమూర్తికి అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ చరిత్రను అర్చకులు వారికి వివరించారు. కూకట్పల్లి నుండి జోగులాంబ గద్వాల జిల్లాకు బదిలీ అయిన ప్రధాన న్యాయమూర్తి మొదటిసారి దేవాలయానికి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు, సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ ప్రోగ్రామ్ లో వచ్చే సందేశాల గురించి వివరణ

ప్రజా గొంతుక న్యూస్ (మల్దకల్)




జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం పెద్దోడ్డి గ్రామంలో మన్ కీ బాత్ ప్రోగ్రాం ప్రతి ఇంట చూడాలి అని చెప్పేసి ప్రతి వీధి తిరిగి చూపించారు ఈ ప్రోగ్రాం చూడడానికి అవకాశాలు ఏమిటి విశేషాలు ఏమిటి అని వివరించడం జరిగింది కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారి అవగాహనలోఏమి ఏమి కార్యక్రమాలు నిర్వహించారు ఏమేమి నిర్వహిస్తున్నారో స్క్రీన్ ముంగట అందరిని కూర్చోబెట్టి ప్రతి ఇంట్లో చూపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మల్దకల్ మండలం బీజేవైఎం జనరల్ సెక్రటరీ ఏ తిరుమలరెడ్డి, జిల్లా కౌన్సిల్ నెంబర్ ఏవి రెడ్డప్ప,గ్రామ పెద్దలు,మహిళలు పాల్గొన్నారు

# గుర్తు తెలియని మృత దేహం లభ్యం

ప్రజా గొంతుక (మల్దకల్)



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని పెద్దపల్లి పావనం పల్లి గ్రామాల మధ్య శివారులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం మల్దకల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి,పోస్టుమార్టం నిమిత్తమై గద్వాల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలింపు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వ్యక్తి మృతి...బీ ఆర్ ఎస్ నేతల పరామర్శ

ప్రజా గొంతుక న్యూస్ (మల్దకల్ )



మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామానికి చెందిన గౌడ గారి కృష్ణయ్య అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న బీ ఆర్ ఎస్ నాయకుడు బాసు హనుమంతు నాయుడు గారు వారి స్వగృహానికి వెళ్లి ఆయన భౌతికకాయనికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆ పార్టీ నాయకులు డి. శేఖర్ నాయుడు,తిరుమలేష్, గంజిపేట రాజు,శ్రీరాములు, నాగరాజు, మునెప్ప ఉన్నారు.

# శ్రీశ్రీ శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం

ఆదివారం అమావాస్య కావడం తో తాండోపాతండాలు గా స్వామి వారి దర్శనానికి పోటెత్తిన భక్తులు



కెటి దొడ్డి మండలం పాగుంట వెంకటాపురం జొగులాంబ గద్వాల జిల్లా జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27( ప్రజా గొంతుక):



# .-మీర్జాపురం రంగారెడ్డి ని పరామర్శించిన ఎమ్మెల్యే...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా గొంతుక ):

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని మీర్జాపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు రంగారెడ్డి మాతృ మూర్తి ఇటీవలే అనారోగ్యంతో బాధప డుతూ మృతి చెందారు. నేడు ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి రంగారెడ్డి ని పరామర్శించారు. వారి మాతృమూర్తి ఆత్మ శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థించారు.ఎమ్మెల్యే వెంట మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సీసాల షాషా, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల చర్యను ఖండిస్తూ హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ఆధ్వర్యంలోకొవ్వొత్తులతోనిరసనర్యాలీ

ప్రజా గొంతుక ఏప్రిల్ 28 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ





జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. ఉగ్రమూకలు పహల్గంలోని పర్యాటక స్థలంలో సుమారు 28 మంది భారతీయ పౌరులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపడాన్ని నిరసిస్తూ హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగ్రవాదం నశించాలి అంటూ శనివారం రాత్రి బస్టాండ్ వద్ద కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శాంతియుతంగా ఉన్న జమ్ము కాశ్మీర్ ను అల్లకల్లోలం చేయడానికి ఉగ్రవాదులు దాడికి పాల్పడటాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని తెలిపారు. జమ్ము కాశ్మీర్ 370 ఆర్టికల్ ను రద్దు చేయాలని ఉగ్రవాదులు ఈ చర్యలకు పాల్పడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉగ్రవాదులను తుద ముట్టించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఉగ్రవాదాన్ని పాకిస్తాన్ పెంచి పోషించడాన్ని ప్రపంచ దేశాలు ఖండించాలని తెలిపారు. ఉగ్రవాదులు కాల్చే సమయంలో భారతీయ పౌరులను మతాన్ని నిర్ధారిస్తూ ఈ చర్యకు పాల్పడటం అమానవీయ చర్యని అభివర్ణించారు. పాకిస్తాన్ ఉగ్రవాదం పేరుతో కవ్వింపు చర్యలకు పాల్పడటాన్ని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ స్పీచ్ పై సర్వత్రా ఉత్కంఠ.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా గొంతుక):



వరంగల్ వేదికగా బీఆర్ఎస్ రజతోత్సవ సభ జరగనుంది. ఇందుకు భారీగా ఏర్పాట్లు చేశారు. లక్షలాది మందిని తరలించేలా కార్యాచరణను సిద్ధం చేశారు. మొత్తం 1,213 ఎకరాల్లో రజతోత్స వ సభను నిర్వహించనున్నారు.బీఆర్ఎస్ రజతోత్సవ సభపై యావత్ తెలంగాణ ఉత్కంఠతో ఎదురుచూస్తున్నది. ఒకవైపు ఉద్యమ స్మృతులు, మరోవైపు పదేండ్ల పాలనలో కొనసాగిన సంక్షేమ పథకాలు, ప్రగతి పరుగులను నెమరువేసుకుం టున్నది. సబ్బండవర్గాల్లో గులాబీ సభపై చర్చ కొనసాగుతున్నది. సభలో కేసీఆర్ ఏం మాట్లాడను న్నారు? ఏ అంశాలను ప్రస్తావించ నున్నారు? అన్న చర్చ జోరుగా జరుగుతున్నది. సోషల్ మీడియా తోపాటు బయట ఏ నలుగురు కలిసినా ఇదే చర్చ జరుగుతున్నది.కాంగ్రెస్ ప్రభుత్వంపైనా, రేవంత్‌రె డ్డిపైనా సబ్బండ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నది. ఈ నేప థ్యంలో బీఆర్ఎస్ రజతోత్సవ సభపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. సుదీర్ఘ విరామం తరువాత బహిరంగ సభలో కేసీఆర్ ప్రసంగించనుండటం కూడా ఉత్కంఠకు కారణమైంది. సార్ ఏం మాట్లాడుతారు? ఏ అంశాలను ప్రస్తావిస్తారు? అని రైతులు, ఆటో కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వాన్ని నిలదీస్తూ, రేవంత్ పాలనా

# బి ఆర్ యస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా..

-.బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి,భారీ కాన్వాయ్ తో వరంగల్ కు బయలుదేరిన...
.-గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బిబాసు హనుమంతు నాయుడు బి
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా గొంతుక):






బీఆర్ఎస్ పార్టీ 25వ వార్షికో త్సవాన్ని పురస్కరించుకొని గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నందు మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు బీఆర్ఎస్ జెండాను ఎగరవేశారు. అనంత రం,పార్టీ నాయకులకు,కార్యకర్తలకు బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అంతక ముందు,ధరూర్ రోడ్డు నోబెల్ స్కూల్ నుంచి భారీ కాన్వా య్ తో కృష్ణవేణి చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి, పట్టణంలోని మహాత్మ గాంధీ,మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి,వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజతో త్సవముకు బయలుదేరారు.

# గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి పార్టీ దినదిన అభివృద్ధి చెందుతుంది..

-బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా మాజీఅధ్యక్షులుయస్.రామచంద్రారెడ్డి,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా గొంతుక ):



మాన్య శ్రీ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలు వివరించారు ముఖ్యంగా భారతదేశం ప్రపంచంలో5 వ అతిపె ద్ద ఆర్థిక అభివృద్ధి సాధించడానికి దేశ ప్రధాని మోడీజీకృషి వల్ల సాధించిందని అన్నారు.యువత ఇంటింటికి వెళ్లి నరేంద్ర మోడీ జీ ఇచ్చే సంక్షేమ పథకాల గురించి కాంగ్రెస్ వైఫల్యాల గురించి బి ఆర్ ఎస్ పార్టీ అవినీతి కుటుంబ పాలన గురించి ప్రజలకు తెలియజేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు గాని మండల పరిషత్ ఎన్నికలు గాని జిల్లా పరిషత్ ఎన్నికలు గాని కచ్చితంగా సాధించుకుంటామని ఎందుకనగా ఈరోజు గ్రామాలు మండలాలు పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయి అంటే కేవలం నరేంద్ర మోడీ జీ గారు ఇచ్చే పథకాలు తప్ప గతంలో టిఆర్ఎస్ కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కానీ స్థానిక సంస్థలను నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేశాయని అన్నారు. అదేవిధంగా ప్రాచీన కట్టడాలను కాపాడవలసిన బాధ్యత స్థానిక ప్రభుత్వందని అన్నారు. అనంతరం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం దేవబండ గ్రామంలో బూత్ అధ్యక్షులు బోయ రామకృష్ణ ఇంటిలో121వ మాన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఇందులో మన ప్రియతమ నేత నరేంద్ర మోడీ జీ గారు ఈరోజు దేశంలో నలువైపు లా ఉన్న కొన్ని ముఖ్యమైన అంశా లను వివరించడం జరిగింది. అందులో ప్రతి ఒక్కరూ భారత పౌరులు తన తల్లి అయినటువంటి తల్లి పేరు మీద ప్రతి ఒక్కరు కూడా ఒక మొక్కను నాటాలని అదేవి ధంగా ప్రపంచంలో ఏ దేశం కూడా సాధించినటువంటి టెక్నాలజీ పరంగా చంద్రయాన్ 3 కార్యక్రమం విజయవంతం అయిందని ఈ కార్యక్రమం ద్వారా తెలియ జేయడం జరిగింది. ఇతోఫియా దేశంలో ఆర్థికంగా వెనకబడి ఉండటం వలన భారతదేశం వారికి ఆరోగ్యపరమైన అంశానికి సంబం ధించి న సహాయం చేయడం జరిగింది. అదేవిధంగా ఈ సమ్మర్ సీజన్లో శీతల పానీయాలు వాడకుం డ గా మనిషికి ఆరోగ్యంగా ఉండ డానికి అనేక రకాలైనటువంటి పండ్లు తింటే చాలా ఆరోగ్యంగా ఉంటారని ఈ మాన్ కీ బాత్ కార్యక్రమాల ద్వారా మన దేశ ప్రధాని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, దేవబండ గ్రామ యువకులు టి నరసింహులు బి వెంకటేష్ లు తదితరులు పాల్గొన్నారు.



# గంగ్వార్ లో ఎగిరిన గులాబీ జెండా !! కదం తొక్కిన గులాబీ సైన్యం

ప్రజా గొంతుక తాండూర్

తాండూర్ నియోజకవర్గం గంగ్వార్ గ్రామం లో "ఛలో వరంగల్" రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పి రంగారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు జెండా ఊపి ప్రారంభించాయి.ఈ సందర్భంగా పలువురు బి ఆర్ ఎస్ కార్యకర్తలు మాట్లాడుతూ... తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా 2001 లో తెలంగాణ జాతిపిత కేసీఆర్ ఆధ్వర్యంలో స్థాపించబడిన బిఆర్ఎస్ పార్టీ అనంతరం ఎన్నో ఆటుపోట్లు, త్యాగాల నడుమ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని.. అదే స్ఫూర్తితో అకుంఠిత దీక్షతో బంగారు తెలంగాణగా మార్చిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర సంక్షేమం,అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీ వల్లనే సాధ్యమని వ్యాఖ్యానించారు. అనంతరం చలో వరంగల్ రజతోత్సవ వేడుకలకు అసంఖ్యాకంగా తరలివస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులకై ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులను జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పి. రంగారెడ్డి, ఇ.భీమ్ రెడ్డి, కే.గోపాల్ రెడ్డి, ఇ. సుదర్శన్ రెడ్డి, పి.భీమిరెడ్డి, తలారి విట్టల్, ఉరడి నర్సింలు, లోవడ అంజులప్ప, మాల మొగులప్ప, తలారి రాములు, మాల అంజిలప్ప, మాల ఉదయ్, మాల నరసింహ, మాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ రజతోత్సవ సభ సరికొత్త చరిత్ర సృష్టించబోతోంది

వలిగొండ ఏప్రిల్ 27 ప్రజా గొంతుక ప్రతినిధి

పల్లె పల్లెనా. గుబాలించిన గులాబీ జెండాలే ప్రతిదారి గులాబీ మయమై వరంగల్ పయనమే అంటూ మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామ బిఆర్ఎస్ .నాయకులు ఆదివారం వరంగల్ సభకు అట్టహాసంగా అన్ని వర్గాలను కలుపుకొని వెళ్లారు ఈ సందర్భంగా నాయకులు కీసర్ల సత్తిరెడ్డి గాజుల అంజయ్య లు మాట్లాడుతూ 25వ వసంతాల బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవాన్ని. చరిత్ర చెప్పుకునేలా విజయవంతం కాబోతుందని వారు అన్నారు రాష్ట్ర రాజకీయాలలో బిఆర్ఎస్ . రజతో త్సవ. సభ సరికొత్త చరిత్ర సృష్టించబోతుందని వారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తూ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని వారు ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోయామని ప్రజలు ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిఆర్ఎస్. పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు వరంగల్ సభకు బయలుదేరిన వారిలో మాజీ ఉప సర్పంచ్ పోలేపాక రమేష్. మండిపెల్లి వెంకన్న మేడి పరమేష్. సంగిశెట్టి ప్రభాకర్. నలబోలు మచ్చ గిరి ఎనుగుల శ్రీనివాస్ సంఘ పాక స్వామి ఎనుగుల పర్వతాలు పైల యాదయ్య చిల్లర శంకరయ్య ఏనుగుల అంజయ్య సలిగంజి ఎల్లయ్య. తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్. రజోత్సవ సభకు 20.వేల మంది తరలింపు. కామారెడ్డి జిల్లా. బి ఆర్ ఎస్. అధ్యక్షులు. ముజీబ్.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్



కామారెడ్డి జిల్లా నుంచి వరంగల్ సభకు 20 వేలమందిని బీఆర్ఎస్ ముఖ్య నేతలను తరలిస్తున్నట్లు కామారెడ్డి జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు ఎంకే ముజీబుద్దీన్ తెలిపారు. శనివారం విజయక్రాంతి ప్రతినిధితో ఆయన స్వగృహంలో మాట్లాడారు. ప్రతి నియోజకవర్గం నుంచి 33 ఆర్టీసీ బస్సులు 36 ప్రైవేట్ బస్సులలో వరంగల్ సభకు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లాలోని మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కామారెడ్డి నియోజకవర్గ ప్రతినిధిగా బాన్సువాడ నుంచి మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జుక్కల్ నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే హనుమంతు షిండే, ఎల్లారెడ్డి నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ల ఆధ్వర్యంలో వరంగల్ సభకు తరలి వెళ్తున్నట్లు తెలిపారు.ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు 25వ బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ అధినేతలు కేసిఆర్, కేటీఆర్, కవిత, హరీష్ రావులు హాజరవుతున్నట్లు తెలిపారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్లు మాజీ ఎంపీపీలు మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీటీసీలు ఈ సభకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ ప్రైవేట్ బస్సులలోనే కాకుండా సొంత వాహనాలలో కూడా తరలివస్తున్నట్లు తెలిపారు. కెసిఆర్ సభ చరిత్ర ఆత్మకంగా ఉంటుందని ఆయన తెలిపారు.జిల్లా నుంచి 20వేల మంది బిఆర్ఎస్ ప్రతినిధులు తరలించడమే కాకుండా సొంత వాహనాలలో కూడా పెద్ద ఎత్తున టిఆర్ఎస్ నాయకులు తరలి వస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఏ ఒక్క హామీని ప్రజలకు నెరవేర్చలేదని స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ విజయం ఖాయమని ప్రజలు విశ్వసిస్తున్నారని ఆయన తెలిపారు. మళ్లీ టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని కెసిఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ తెలంగాణలో అధికారం రావడం ఖాయం అన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు పరచకుండా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు కూడా ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు పరచకపోవడంతో ప్రజలు విసుగు చెందారని అన్నారు. అతి తక్కువ సమయంలో కాంగ్రెస్ పట్ల ప్రజలు విసుగు చెందారని తెలిపారు.

# పారిశుద్ధ కార్మికులకు ఆర్థిక సాయం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 27:




మెదక్ జిల్లా.శివంపేట మండలం,గుండ్లపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు అడగగానే తనవంతుగా సహాయం చేసి కార్మికులకు ఒక్కొక్కరికి అక్షరాల 2000 వేల రూపాయలు అందజేయడం జరిగింది తన సొంత డబ్బులు 8000వేల రూపాయలు కార్మికులకు ఇవ్వడం జరిగింది మరియు మంచి నూనె, పప్పు దినుసులు అందజేసిన ప్రజల ఆపద్బాంధవుడు శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి అన్నగారు అందజేయడం జరిగింది వారికి ఏ ఆపద వచ్చిన నేను చేస్తానని మాట ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు షఫీ ఉద్దీన్, మాజీ సర్పంచ్ తాటి కృష్ణయ్య, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దుర్గా రెడ్డి, తిరుపతి రెడ్డి, రాజు, సివిఆర్ యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# గులాబీమయమైన వరంగల్ జిల్లా

-ఏప్రిల్ 27( ప్రజా గొంతుక డెస్క్):






వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి గ్రామం ఈరోజు గులాబీ వాతావరణంలో నిండిపోయింది. బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను పురస్కరించుకుని భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఈ సభలో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొననున్నారు. సభ%జ% కోసం మొత్తం 1213 ఎకరాల్లో ఏర్పాట్లు చేపట్టగా, ఇందులో 159 ఎకరాల్లో సభాప్రాం గణాన్ని, 1000 ఎకరాలకు పైగా పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. బిఆర్ఎస్ కటౌట్లు, ఫ్లెక్సీలు, జెండాలతో వరంగల్ నగరం నుండి ఎల్కతుర్తి వరకు గులాబీమయం అయింది.సభ వేదిక 500 మంది కూర్చునేలా బాహుబలి స్థాయిలో రూపొందించగా, విద్యుత్ అంతరా యం రాకుండా 200 భారీ జనరేట ర్లు సిద్ధం చేశారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లతో పాటు 10 లక్షల వాటర్ బాటిళ్లు సభకు హాజరయ్యే వారికి అందించనున్నారు. ఇప్పటికే నిన్నటినుంచే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఆటో ర్యాలీలు, ఎడ్లబండ్ల ర్యాలీల రూపంలో ప్రజలు భారీగా ఎల్కతుర్తికి తరలివచ్చారు.బీఆర్ఎస్ సభ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కరీంనగర్ నుంచి హనుమకొండ వైపు వచ్చే వాహనాలు పరకాల క్రాస్ రోడ్, కమలాపూర్ మీదుగా ఓఆర్ఆర్ రూట్ ఉపయో గించాలి.అలాగే హనుమకొండ నుంచి కరీంనగర్ వైపు వెళ్లే వాహనాలు ముచ్చర్ల క్రాస్ నూతన ఓఆర్ఆర్ రోడ్, కమలా పూర్, పరకాల క్రాస్ రోడ్ రూట్లను అనుసరిం చాలి.సిద్దిపేట నుంచి హనుమ కొండకు వచ్చే వాహనాలు జనగామ, తరిగొప్పుల మీదుగా రూట్ తీసుకో వాలని పోలీసులు సూచించారు. సూచించిన మార్గాల్లో ప్రయాణించి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సహకరించా లని ట్రాఫిక్ అధికారులు విజ్ఞప్తి చేశారు. సభకు హాజరయ్యే వేలాది మందిని దృష్టిలో ఉంచు కుని పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తం 1100 మంది పైగా సిబ్బంది భద్రత కోసం విధులు నిర్వర్తించను న్నారు. వీరిలో ఇద్దరు డీసీపీలు, ఇద్దరు అదనపు డీసీపీ లు, 8 మంది ఏసీపీలు, 28 మంది సీఐలు, 66 మంది ఎస్సైలు, 137 మంది ఏఎస్సైలు, 711 మంది కానిస్టేబుళ్లు భాగమయ్యారు. పూర్తి భద్రత చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల సౌకర్యం కోసం పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టారు. సభ విజయవంతం చేయడానికి అధికారులు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు.

# మండల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా.

శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 27 :




మెదక్ జిల్లా.మండల కేంద్రమైన శివంపేటలో తూప్రాన్ - నర్సాపూర్ ప్రధాన రహదారినుండి శివంపేట గ్రామంలోకి వెళ్లే ప్రధాన లింక్ రోడ్ పూర్తిగా అసౌకర్యంగా ఉండటం వలన గ్రామా ప్రజలు తీవ్ర ఇబందులకు గురిఅవుతున్నారని తన అనుచరుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘసేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా గారు వెంటనే స్పందించి తన స్వంత నిధులతో అప్పటికప్పుడు జేసీబీ, డోజర్, మరియు టిప్పర్లతో మెటిరియల్ తెపించి రోడ్ మరమ్మతు చేపించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో భాగంగా పబ్బ మహేష్ గుప్తా గారు మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం కూడా మండల ప్రజల సౌకర్యం నిమిత్తం పెద్ద చెర్వు కట్ట కూడా తన స్వంత నిధులతోని మరమ్మతు చేయడం జరిగింది. ఈరోజు శివంపేట ప్రజల కోరిక మేరకు అప్పటికప్పుడు శివంపేట ప్రధాన రోడ్ నుండి గ్రామంలోకి వచ్చే ప్రధాన రోడ్ అసౌకర్యంగా ఉందని ప్రజలకు ఇబంది జరుగుతుందని తన స్వంత ఖర్చులతో మరమ్మతు చేపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉప్ప సర్పంచ్ పద్మా వెంకటేష్, తెరాస గ్రామశాఖ అధ్యక్షులు లక్ష్మి నర్సయ్య, మాజీ వార్డు సభ్యులు పోచగౌడ్, కొండల్, సింహం, వెంకటేష్,లక్ష్మి నారాయణ, రాజు,కృష్ణ,సంతోష్,బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు బసంపల్లి రామా గౌడ్, పి ఎం జి యువసేన సభ్యులు అశోక్, త్రినేష్ గౌడ్, గొండ స్వామి,అర్జున్,మలేష్, సత్యనారాయణ,శ్రీను, వెంకటేష్,శ్రీకాంత్, శ్రీను, కుమార్,నాగరాజు,బలరాం, సురేష్,మహేష్,నవీన్, సుదర్శన్ గౌడ్, వెంకటేష్,రవి,నర్సింలు, తిరుపతి,వేణు,చారి,శామ్,హరి,సాయి, తదితరులు పాల్గొన్నారు.గ్రామప్రజలు పబ్బ మహేష్ గుప్తా ను గ్రామంకోసం చేస్తున్న సేవలు అభినందనీయం అని కొనియాడారు.

# బడంగ్ పేట్ నుంచి చలో వరంగల్‌కు బీఆర్ఎస్ నాయకుల భారీ తరలింపు

పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి, సూర్ణగంటి అర్జున్ నేతృత్వంలో కార్యకర్తలు ఊరేగింపు
బడంగ్ పేట్, ఏప్రిల్ 27(ప్రజా గొంతుక. రాజమోని. రవీందర్ గౌడ్)



తెలంగాణ రాష్ట్ర ఆత్మ గౌరవానికి ప్రతీకగా, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్‌లో జరుగుతున్న చలో వరంగల్ రజతోత్సవ సభకు బదంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బయలుదేరారు.మాజీ మంత్రివర్యులు,మహేశ్వరం శాసనసభ్యులు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి, మాజీ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ నేతృత్వంలో పార్టీ జెండాలతో, ఉత్సాహంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీగా బయలుదేరిన ఈ బృందం సభ విజయవంతానికి కృషి చేయాలని సంకల్పించారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ మాట్లాడుతూ,తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ఏర్పడిన బీఆర్ఎస్ పార్టీ దేశానికే మోడల్ గా అభివృద్ధి సాధించింది. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగుతోంది. ఈ విజయాన్ని ప్రపంచానికి తెలియజేయడానికి చలో వరంగల్ రజతోత్సవ సభకు భారీగా తరలిపోతున్నాం. ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడి సమర్పణతో సభను అపూర్వ విజయంగా మలుస్తాం,"అని పేర్కొన్నారు.అంతేకాకుండా, బదంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మహిళా విభాగం, యువజన విభాగం నాయకులు, సీనియర్ కార్యకర్తలు, విభిన్న వార్డు నాయకులు కూడా ఈ తరలింపులో పాల్గొన్నారు. ఉదయం నుంచి డివిజన్ ప్రాంతం అంతా బీఆర్ఎస్ జెండాలతో ముస్తాబయ్యి ఉత్సాహపూరిత వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు కర్నకోట నరేష్, యెన్నామ కిష్టారెడ్డి, అమడాపురం రాజు గౌడ్, శ్రీహర్ష, భీమ్ రెడ్డి, నరిమళ్ల శ్రీనివాస్, వెంకట్ గౌడ్, పరమేశం, రామారెడ్డి,అనేకమంది కార్యకర్తలు పాల్గొన్నారు.బడగగ్‌పేట్ నుంచి చలో వరంగల్‌కు బయలుదేరిన ఈ భారీ ర్యాలీ, పార్టీ పట్ల నిబద్ధతను, కేసీఆర్ గారి నేతృత్వంపై విశ్వాసాన్ని మరోసారి చాటింది.

# పెద్ద చింతరేవులలో అన్నదానం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా వంతుగా):



జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలోని పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా ఆదివారం శ్రీ ఆంజనేయ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం ఆలయంలో అర్చకులు కృష్ణచారి ఆధ్వర్యంలో పూజలు అభిషేకాలు జరిగాయి.దేవాలయం సందర్శించిన న్యాయమూర్తిజోగులాంబ గద్వాల జిల్లా అదనపు సీనియర్ సివిల్ జడ్జి టీ. లక్ష్మి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించారు. వారికి ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# బీజేపీ, కాంగ్రెస్ విషసర్పాలు : ఎంపీ రాంజీ గౌతమ్

దళితులు, బహుజనులపై దాడులు పెరిగాయి బీఎస్పీ ద్వారా బహుజనుల స్వాభిమానం పునరుద్ధరించాలి : దొడ్డి శ్రీనివాస్ నాగర్‌కర్నూలు, ఏప్రిల్ 27(ప్రజా గొంతుక)





దేశాన్ని గందరగోళంలో నెట్టుకొస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు విషసర్పాల్లా ప్రజలను మభ్యపెడుతున్నాయని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాజ్యసభ సభ్యుడు రాంజీ గౌతమ్ ఆరోపించారు.బీఎస్పీ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూలులో శనివారం నిర్వహించిన మహనీయుల జయంతి వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.జిల్లా అధ్యక్షుడు బోనాసి రామచంద్రం అధ్యక్షతన జరిగిన సభలో సెంట్రల్ కోఆర్డినేటర్లు నిమిషాని రామచంద్రం, దాగిళ్ళ దయానందరావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు బందలి గౌతమ్ కుమార్ పాల్గొన్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బహుజన నాయకుడు కాన్షీరామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు,అర్పించారు.ఈ సందర్భంగా రాంజీ గౌతమ్ మాట్లాడుతూ, "దేశవ్యాప్తంగా దళితులు, ఆదివాసీలు, బీసీలు అణచివేతకు గురవుతున్నారు. అస్సాం నుంచి కన్యాకుమారి వరకు అన్యాయ ఘటనలు నమోదవుతున్నాయి. తెలంగాణలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 ఉద్యోగాల నియామకాల్లో రిజర్వేషన్లు కొట్టి వేసి దళిత, బహుజన వర్గాలకు గట్టి దెబ్బ తగిలించింది" అని ఆరోపించారు."ఇలాంటి దుర్మార్గ పాలనలకు వ్యతిరేకంగా ప్రజలు బీఎస్పీతో చేరాలని"పిలుపునిచ్చారు.రంగారెడ్డి జిల్లా బీఎస్పీ ఇన్‌చార్జి దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో,దళితులకు, బహుజనులకు రాజకీయ ప్రాధాన్యత తగ్గిపోయింది. మేము గ్రామస్థాయిలోనూ, పట్టణ స్థాయిలోనూ బహుజన ఉద్యమాన్ని బలపర్చాలని కట్టుబడి ఉన్నాం. ప్రజా పోరాటాల ద్వారా బీఎస్పీని అధికారంలోకి తీసుకొచ్చి, నిజమైన స్వరాజ్యాన్ని నెలకొల్పుతాం," అని స్పష్టం చేశారు.బీఎస్పీ చరిత్రనే సామాజిక న్యాయానికి నిదర్శనం. బాబాసాహెబ్ అంబేద్కర్ కలలు కనిన సమాజాన్ని నిర్మించేందుకు యువత ముందుకు రావాలని" ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్, గొల్ల సతీష్, అంతటి నాగన్న, గ్యార జగన్, బండి పృథ్వీరాజ్, ఏసోబు కుమార్, గణపురం కృష్ణ, మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి గంగాధర్, జిల్లా అధ్యక్షులు పల్నాటి రాములు, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన బహుజన కళాకారులు, జిల్లా, అసెంబ్లీ, మండల స్థాయి బీఎస్పీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# బి ఆర్ ఎస్ రజతోత్సవ సభకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా గొంతుక):



బిఆర్ఎస్ రజతోత్సవ సభ వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరుగుతున్న సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండల పరిధిలోని కుర్తిరావుల చెరువు నుండి ఆర్టీసీ బస్సులో అధిక సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. సీనియర్ నాయకులు పటేల్ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పుణ్యమూర్తి, రాముడు, గిడ్డయ్య,లింగన్న, వెంకటరాముడు, పరుశ, కృష్ణన్న, నరసింహులు, గట్టన్న తదితరులు సుమారు 50 మంది కార్యకర్తలు తరలి వెళ్లారు.

# ఘనంగా చైతన్య భారతి హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 27)సూర్యాపేట :

జిల్లా కేంద్రంలోని చైతన్య భారతి హైస్కూల్ కు చెందిన 1997-98 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఇరవై ఏడేళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులంతా ఒకచోట చేరి వారి జ్ఞాపకాలను పంచుకున్నారు.నేటి తమ స్థితిగతులను ఒకరినొకరు అడిగి తెలుసుకుని ఆనందంగా గడిపారు.ఎన్నో సంవత్సరాల తర్వాత తామందరం ఒకచోట కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.అనంతరం తమకు విద్యాబుద్దులు నేర్పి నేడు సమాజంలో ఉన్నతంగా ఎదిగేలా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండే క్రమశిక్షణ, మానవత విలువలు, పెద్దల యందు గౌరవం వంటి విషయాలను నేర్పాలని అన్నారు.విద్యార్థులంతా వివిధ రంగాలలో ఉన్నత స్థితిలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుధాకర్ రెడ్డి,నాటి ఉపాధ్యాయులు డి.శ్రీనివాసరావు, శేఖర్,జమాలుద్దీన్, గుండా వెంకటేశ్వర్లు ఇక్బాల్,ఆనంద, అమీనా, పూర్వ విద్యార్థులు కిరణ్మయి, గజ్జల నరేష్, శ్వేత,రాధ,జ్యోతి,సుమ,రమాదేవి, క్రాంతి,నాగ లక్ష్మి,ప్రశాంత్,దివ్య,ఉష,సతీష్, విజయ్,రమేష్ , ప్రణీత,శంషద్,రవి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 27)సూర్యాపేట

: జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద ఆదివారం లిఅమావాస్య తిథి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వీ104ఏ రీజియన్ -6 సూర్యాపేట వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు.గత కొన్నేళ్లుగా అమావాస్య తిథి రోజున అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని అన్నారు.అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ గుమ్మడివెల్లి శ్యాంసుందర్, రీజియన్ సెక్రటరీ యమా సంతోష్, క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, ఐఈసి రవీందర్, ఐపీసీలు పబ్బతి వేణుమాధవ్, రాచకొండ శ్రీనివాస్, జడ్సీ మాడుగుల మణికంఠ, భానుపురి సేవా బృందం శ్రీరంగం రాము, మంచాల శ్రీనివాస్, ఓరుగంటి సంతోష్, దాతలు చందా వెంకన్న, కందగట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# దళిత రత్న అవార్డ్ గ్రహీత శ్రీ.కాశపోగు జాన్ ...

-దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులుహార్థిక శుభాకాంక్షలు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా గొంతుక):



మంచికి మానవత్వానికి ప్రతీక,తన ఎదుగుదలతో పాటు తన ప్రక్కవారి ఎదుగుదల కోసం నిరంతరం ఆలోచించే నిత్య శ్రామికుడు.పొగడ్తలకు ఉప్పొంగని మృదుస్వభావి,దళిత జర్నలిస్ట్ ల ఆత్మగౌరవం,ఆత్మాభిమానం, హక్కులపై నిరంతరం పోరాటం చేస్తూ, సమన్యా యం కై అహర్నిశలు కృషి చేస్తున్న శ్రీ.కాశపోగు జాన్ దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు దళిత రత్న అవార్డు అందుకున్న శుభ సందర్భం గా,అన్నగారికి జర్నలిస్టులు తిరుమలేష్ మనసారా హార్థిక శు భాకాంక్షలు తెలుపు తూ రెండు తెలుగు రాష్ట్రాల దళిత వ్యవస్థాపకులు ఉప అధ్యక్షులు ఎస్. తిరుమ లేష్, కె.జగన్ లు ఘనంగా ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

# రామరాజును ఘనంగా సన్మానించిన వేదపండితులు

– బీటుకూరి శ్రీనివాసాచార్యులు ప్రజా గొంతుక గజ్వేల్



రామ తాత్వాన్ని విశ్వవ్యాప్తం చేస్తున్న రామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ను రామాలయ ప్రధాన అర్చక పండితులు బీటుకూరి శ్రీనివాచార్యులు ఆదివారం నాడు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ప్రతి రోజు లక్షల మంది భక్తులచే రామనామాన్ని లిఖించడానికి మూల కారకులు రామకోటి రామరాజు అన్నారు. మా నాన్న గారు స్వర్గీయ శ్రీ బీటుకూరి రాఘవచార్యుల ఆశీస్సులతో రామకోటి రామరాజు సంస్థను అప్పుడు ప్రారంభించి నేటికీ విశ్వవ్యాప్తం చేయడం అయన రామభక్తికీ నిదర్శనం అన్నారు. భద్రాచలం దేవస్థానం నుండి ప్రతి సంవత్సరం ముత్యాల తలంబ్రాలు తీసుకొచ్చి లక్షల మంది భక్తులకు పంపిణి చేయడం అన్నది అందరికీ సాధ్యం అయ్యే పని కాదని భక్తితో రామకోటి రామరాజు సాధ్యం చేస్తున్నాడన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధన లో కెసిఆర్ పాత్ర కీలకం

వరంగల్ రజతోత్సవ సభకు 45 వార్డు కౌన్సిలర్ పావని కృపాకర్ ఆధ్వర్యంలో తరలివెళ్లిన బిఆర్ ఎస్ శ్రేణులు ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 27)సూర్యాపేట:



తెలంగాణ రాష్ట్ర సాధన లో మాజీ సిఎం కెసిఆర్ పాత్ర కీలకమని అలుపెరుగని పోరాటం చేశారని, తెలంగాణ ప్రజలను ఏకం చేసి ఉద్యమం నడిపించారని బిఆర్ఎస్ పార్టి పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ,జిల్లా నాయకులు గండూరి కృ పాకర్ అన్నారు. వరంగల్ లో జరుగుతున్న బిఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభకు 45 వ వార్డు నుంచి వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృ పాకర్ ఆధ్వర్యంలో 100 మంది పార్టీ నాయకులు, కార్య కర్తలు ఆదివారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి వారు మాట్లాడుతూ ఆంధ్ర పాలకులు తెలంగాణను నిర్లక్ష్యం చేసి, తెలంగాణను ఎడారి గా మార్చిన వేళ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ ఆమరణదీక్ష చేసి మరణం అంచులవరకు వెళ్లి తెలంగాణ ను సాధించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రములో పది సంవత్సరాల అద్బుతమైన పాలను అందించారని, ప్రతి ఎకరానికి సాగు నీరు అందించారని అన్నారు. రైతులకు రైతు బంధు, రైతు భీమా వంటి పథకాలు అమలు చేశారని అన్నారు. ఆసరా పెన్షన్ లను ఐదు వేల నుండి రెండు వేల వరకు పెంచారని అన్నారు. కాని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతులకు రైతుబందు అందడం లేదని, రుణమాఫి చాలామంది రైతులకు ఇవ్వలేదని తెలిపారు. ఇప్పుడు రాష్ట్రంలో ఎన్నికలు పెడితే బిఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ సయ్యద్ సలీం, ఎంఎ రషీద్, వుల్లి రామాచారి, సురేందర్ రెడ్డి, బద్దం రాజిరెడ్డి, పగిల్ల మల్లా రెడ్డి, పొన్నాల ముక్తారెడ్డి, మిర్యాల శివకుమార్, కృష్ణా రెడ్డి, రవ్వ రాంబాబు, జూలకంటి నాగరాజు, బజ్జూరి శ్రీనివాస్, కళ్యాణ్, భిక్షం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# చలివేంద్రం ప్రారంబించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు ప్రహ్లాద్ రావు

కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్:

ఇప్పాయిపల్లి గ్రామంలో బీజేపీ నాయకులు గాదె రాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్నీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్, బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య,బీజేపీ నాయకులు దిశ కమిటీ మెంబర్ జానకి రాం,బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్,బీజేపీ నాయకులు చంద్రలింగం,బోయిని భీమయ్య,ఓబీసీ మోర్చా అధ్యక్షులు చాలివేంద్రం మహేష్, గిరిజన మోర్చా అధ్యక్షులు మహేష్ నాయక్,ఉపాధ్యక్షులు పెర్మల వెంకటేష్,ప్రభు,గాదె మల్లేష్, పోమాల నరేష్,సంగయ్య,బైకది అంజిలయ్య,కొండా అంజి,శివ, తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ వీకర్ సెక్షన్ కాలనీలో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

కాంగ్రెస్ మోసపూరిత హామీలపై విమర్శలు కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ విజయయాత్ర కొనసాగుతుందని విశ్వాసం శంషాబాద్, ఏప్రిల్ 27(ప్రజా గొంతుక)



శంషాబాద్ మున్సిపాలిటీలోని వీకర్ సెక్షన్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. కార్యక్రమం పార్టీ జెండాను ఆవిష్కరించడం ద్వారా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చక్రీధర్ రెడ్డి హాజరయ్యారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువ నాయకుడు వినయ్ గౌడ్ మాట్లాడుతూ,"తెలంగాణను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి, ప్రజలను తీవ్రంగా నిరాశపర్చింది. మాట తప్పిన పాలనతో రాష్ట్ర ప్రజలకు పంగనామాలు పెట్టింది," అని ధ్వజమెత్తారు."కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ గత 25 ఏళ్లు తీసేసుకుని,వరంగల్ చలో సభను విజయవంతం చేసి, మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే మా లక్ష్యం," అని ఆయన స్పష్టం చేశారు."ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు కలిసికట్టుగా కృషి చేసి, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి బుద్ధి చెప్పాలని, బీఆర్ఎస్ విజయ పతాకాన్ని రెపరెపలాడించాల్సిన అవసరం ఉంద" అని పిలుపునిచ్చారు."తెలంగాణ ప్రజలు ఇప్పటికే నడుం బిగించి, మళ్లీ బీఆర్ఎస్ పరిపాలనను స్థాపించేందుకు సిద్ధమయ్యారు" అని వినయ్ గౌడ్ వివరించారు.

# వైద్యానికి వాడే గుర్తులో పాము ఎందుకు?

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



వైద్య శాస్త్రం నేడు ప్రపంచాన్ని నడిపిస్తోంది. అయితే వైద్యానికి వాడే గుర్తులో పాము ఎందుకు ఉంటుందో తెలుసా, దానికి మందుతో సంబంధం ఏంటి నేడు ప్రపంచ వ్యాప్తంగా వైద్య శాస్త్రం ఎంతో అభివృద్ధి చెందింది. కానీ వైద్య శాస్త్రానికి ప్రతీకను ఉపయోగించినప్పుడు, కర్రకు చుట్టబడిన పాము గుర్తును ఉపయోగిస్తారు. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, వైద్య శాస్త్రం కోసం పాము చుట్టూ గుర్తును ఎందుకు చుట్టారు మరియు పాముతో దాని సంబంధం ఏమిటి? ఔషధ ప్రయోజనాల కోసం పాము కర్ర యొక్క చిహ్నం ఎక్కడ మరియు ఎలా వచ్చిందో చూద్దాం.ప్రపంచ వ్యాప్తంగా గత రెండు దశాబ్దాలుగా వైద్య శాస్త్రం ఎంతో అభివృద్ధి చెందింది. నేడు, అనేక ప్రధాన శస్త్రచికిత్సలు మరియు కరోనావైరస్ వంటి వ్యాధులకు మందులు మరియు టీకాలు ప్రపంచవ్యాప్తంగా మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. ఇదంతా వైద్య శాస్త్రం వల్లనే సాధ్యమైంది.కానీ మీరు ఏ వైద్య కేంద్రాన్ని సందర్శించినా, మీరు పాములు మరియు స్టింగర్‌లకు సంబంధించిన చిహ్నాలను కనుగొంటారు.ఇది కాకుండా, డాక్టర్ ప్రిస్క్రిప్షన్‌లు, అంబులెన్స్‌లు, ఫార్మాస్యూటికల్ కంపెనీలు మరియు సిబ్బంది యూనిఫామ్‌లపై కూడా గుర్తు కనిపిస్తుంది. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్ఓ లోగోలో కూడా కనిపిస్తుంది. అయితే అది ఎక్కడి నుంచి వచ్చిందో మరి పాముకి మందుతో సంబంధం ఏంటో తెలుసా?పాము ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన మరియు విషపూరితమైన జంతువుగా పరిగణించబడుతుంది. కొన్ని పాములు చాలా ప్రమాదకరమైనవి, కాటుకు గురైన వ్యక్తిని సకాలంలో చికిత్స చేయకపోతే, వ్యక్తి చనిపోతాడు. కానీ వైద్య చిహ్నంలో ఇరువైపులా కర్ర చుట్టూ చుట్టబడిన రెండు పాములు మరియు పైన ఒక రెక్క ఉంటాయి. నివేదికల ప్రకారం, ఒక స్తంభం చుట్టూ చుట్టబడిన పామును చూపించే చిహ్నం ఔషధం వైద్యం యొక్క పురాతన గ్రీకు దేవుడు అస్క్లెపియస్ నుండి వచ్చింది. దీనిని ఎస్కులాపియన్ రాడ్ అంటారు.గ్రీకు పురాణాల ప్రకారం, తీవ్రమైన అనారోగ్యంతో ఉన్నవారిని నయం చేయవచ్చు మరియు చనిపోయినవారిని తిరిగి బ్రతికించవచ్చు. అస్క్లెపియస్‌కు పాములతో లోతైన సంబంధం ఉందని నమ్ముతారు. కాబట్టి అతను దాని సార్వత్రిక చిహ్నంగా మారాడు. పురాతన గ్రీకులు పాములు వైద్యం చేసే శక్తితో పవిత్రమైన జీవులు అని నమ్ముతారు. ఎందుకంటే అతని విషానికి వైద్యం చేసే శక్తి ఉంది. వారి చర్మాన్ని తొలగించే సామర్థ్యం పునరుత్పత్తి, పునర్జన్మ మరియు పునరుద్ధరణ చర్యగా కనిపించింది. అందుకే సర్పాన్ని వైద్యం చేసే దేవుడు అని పిలుస్తారు.పాముల నుండి వైద్యం చేసే పద్ధతి కనుగొనబడింది గ్రీకు పురాణాల ప్రకారం, అస్క్లెపియస్ పాముల నుండి తన వైద్యం చేసే కొన్ని శక్తులను నేర్చుకున్నాడు.ఒక కథ ప్రకారం, అతను ఉద్దేశపూర్వకంగా ఒక పామును చంపాడు.మరొక పాము దానిని మూలికలను ఉపయోగించి ఎలా పునరుద్ధరించగలదో చూడాలనుకున్నాడు.దీని నుండి అస్క్లెపియస్ చనిపోయినవారిని ఎలా బ్రతికించాలో నేర్చుకున్నాడు.మరొక కథనం ప్రకారం,అస్క్లెపియస్ ఒక పాము ప్రాణాన్ని రక్షించడంలో విజయం సాధించాడు. దీని తరువాత, పాము నిశ్శబ్దంగా అస్క్లెపియస్ చెవిలో గుసగుసలాడింది మరియు అతని వైద్యం రహస్యాలను వెల్లడించింది. ప్రాణాంతకమైన పాముకాటు నుండి ప్రజలను నయం చేయగల సామర్థ్యం అస్క్లెపియస్‌కు ఉందని గ్రీకులు విశ్వసించారు. పురాతన గ్రీస్‌లో చాలా పాములు ఉన్నాయి,కాబట్టి ఈ నైపుణ్యం ఉపయోగపడింది.




# చౌటుప్పల్ లో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

సభకు బస్సు ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. మునుగోడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి,అనంతరం వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు బయలుదేరే బస్సును జెండా ఊపి ప్రారంభించారు.పార్టీ కార్యకర్తలు,నాయకులు పెద్ద సంఖ్యలో బస్సుల్లో వరంగల్‌కు పయనమయ్యారు.ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడం,రాబోయే కాలంలో పార్టీ అభివృద్ధి ప్రణాళికలను వివరించడం కోసం ఈ సభ ఎంతగానో అవసరమని పేర్కొన్నారు.చౌటుప్పల్ ప్రాంతం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో మునిగిపోయింది.కార్యకర్తలు, నాయకులు సభ విజయవంతానికి పెద్ద ఎత్తున స్పందించారని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీమాజీ జెడ్పిటిసి, మాజీ కౌన్సిలర్లు మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు,రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,మండల నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి పూర్తిగాతడిసినవరిధాన్యం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ మరియు మండల అధ్యక్షులు కడారి కల్పన యాదవ్, మరియు కైరం కొండ అశోక్,అధ్యక్షతన చౌటుప్పల్ ధాన్యం మార్కెట్లో ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు పోసిన వరి ధాన్యం పూర్తిగా ఆదివారం ఉదయం వర్షానికి తడిసినది.ధాన్యం రాశుల నుండి వర్షపు నీరు వెళ్లడంతో వరి ధాన్యం కూడా వర్షపు నీరుతో కలిపి కాలువల ద్వారా బయటకు వెళు తున్నది . ధాన్యం పోసిన రైతులకు పట్టాలు సరిగ్గా ఇవ్వకపోవడం మరియు కొందరికి అసలే పట్టాలు ఇవ్వకపోవడం వలన అకాల వర్షంతో పూర్తిగా తడిచినది,పంట పొలాల నుండి రైతులు వరి ధాన్యం ఇక్కడికి తెచ్చి15 రోజులు దాటుతున్న మ్యాచరు వచ్చిన వాటిని కూడా కొనుగోలులో జాప్యం చేయడంతో ఈ నష్టం వాటిల్లినది తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు నష్టపోకుండా చూడాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తున్నది.మరి కొద్ది రోజులు ఈ అకాల వర్షాలు ఉన్నాయని తెలిసి కూడా పట్టాలు అందించకపోవడం కొనుగోలు చేయకపోవడం సంబంధిత అధికారులది తప్పుగా భారతీయజనతాపార్టీ భావిస్తుంది.అందువల్ల ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా చూచే బాధ్యత సంబంధిత అధికారులదే %శ్రీ%.మ్యాచరు వంక పెట్టి తడిసిన ధాన్యం కలర్ చేంజ్ అయిందని రైస్ మిల్ వాళ్లు తీసుకుంటా లేరని ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం రైతుల నుండి తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది.రైతులకు సుత్తిలి, హమాలి కూడా కేంద్ర ప్రభుత్వమే భరిస్తున్నది. అయినా ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతుల దగ్గర వసూలు చేస్తున్నది.ఈ తడిసిన ధాన్యం సందర్శన కార్యక్రమంలో దూడల బిక్షంగౌడ్ కడారి కల్పన.కైరంకొండ అశోక్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి,చినుకని మల్లేశం యాదవ్,ఊడుగు వెంకటేశం గౌడ్ ఉబ్బు బిక్షపతి,కట్ట కృష్ణ,కడారి ఐలయ్య దిండు భాస్కర్ వనం ధనంజయ రాధారపు సత్తయ్య కడవేరు పాండు తదితరులు పాల్గొన్నారు.

# పెవిలియన్ గ్రౌండ్ నందు పాటా పోటీగా వైద్య శిబిరాలు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





ఆనందోత్సవాలలో నడక సాధకులు. హైదరాబాద్ లోని వెల్నెస్ సెంటర్ వారు పెవిలియన్ గ్రౌండ్ నందు నడక సాదకులకు బాడీ ఫిట్ నెస్, కొలెస్ట్రాల్, పరిశీలించి తీసుకోవలసిన ఆహార నియమాలు తెలిపారు.అదేవిధంగా ఖమ్మం లోని శ్రీ రక్ష హాస్పిటల్ యాజమాన్యం నుండి డాక్టర్ గోంగూర వెంకటేశ్వరావు శ్రీరక్ష హాస్పిటల్ సిబ్బంది నడక సాదకులకు బిపి, షుగర్ లెవెల్స్ తదితర ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్నెస్, శ్రీరక్ష హాస్పిటల్ సిబ్బంది మాట్లాడుతూ సరైన జీవన సైలితోనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, బైట ఫుడ్ తినరాదని,అలాగే పరిశుభ్రమైన నీటిని త్రాగాలి అని నడక సాదకులకు మరియు పౌర సమాజానికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.కార్యక్రమంలో వాకర్స్ కమిటీ అధ్యక్షులు రామనాథం,ప్రధాన కార్యదర్శి రాకం శ్యామ్ బాబు. ట్రెజరర్ విజయ కుమార్, నడకసాదకులు కార్మిక సంఘం నాయకులు మంద వెంకటేశ్వర్లు సురేష్ ,వెంకటేశ్వర్లు,వెంకట్ బాబు,సోమయ్య రమా శేఖర్,మంగా, పద్మలు పాల్గొన్నారు.



# ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్.

వీక్షించిన భారతీయ జనతా పార్టీ శివంపేట మండల నాయకులు.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 27:

మన దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని భారతీయ జనతాపార్టీ శివ్వంపేట మండల నాయకులు వీక్షించడం జరిగింది. ఈ మన్ కీ బాత్ ప్రోగ్రాంలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ కాశ్మీర్ లోని పహల్గాం లో పర్యటకులపై ఉగ్రవాద దాడి సంఘటన భారతదేశంలోని 140 కోట్ల ప్రజల హృదయాలను కలచివేసిందని, ఇలాంటి సంఘటనలు దేశంలో జరగడం ఎంతో బాధాకరమని, పాకిస్తాన్ కు తగిన బుద్ధి త్వరలోనే చెప్తామని మోదీ గారు తెలియజేయడం జరిగింది. అనంతరం శివంపేట మండల శాఖ తరపున చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండల్ రావు , మండల అధ్యక్షులు పెద్దపులి రవి , యువ నాయకులు అశోక్ సాదుల, మండల ఇంచార్జ్ సుంచు శ్రీశైలం యాదవ్ , మాజీ సర్పంచ్ లు ర్యావ పనస రెడ్డి గారు, కాషా ఆంజనేయ చారి , బానోత్ గోపియా నాయక్ , ఎరుకలి భిక్షపతి , మండల నాయకులు వినోద్ కుమార్, నాగేందర్ రెడ్డి, బల్కంపేట భాస్కర్, దుబ్బ శేఖర్, భీమ్ రావు, భాస్కర్ నాయక్, సుధాకర్, నాగరాజు, సురేష్, సంజీవులు, నాగరాజు, భాస్కర్, వినయ్, తేజ, భిక్షపతి యాదవ్, శ్రీనివాస్, ప్రభు, రామ్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన గులాబీ జెండా కదం తొక్కిన గులాబీ దండు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్





చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో ఛలో వరంగల్ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సురుకంటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి జెండా ఊపి ప్రారంభించాయి.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జెనిగల నరసింహా యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా 2001 లో తెలంగాణ జాతిపిత కేసీఆర్ ఆధ్వర్యంలో స్థాపించబడిన బిఆర్ఎస్ పార్టీ అనంతరం ఎన్నో ఆటుపోట్లు,త్యాగాల నడుమ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని.అదే స్ఫూర్తితో అకుంఠిత దీక్షతో బంగారు తెలంగాణగా మార్చిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు.సీనియర్ నాయకులు దోనూరి జంగారెడ్డి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర సంక్షేమం,అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీ వల్లనే సాధ్యమని వ్యాఖ్యానించారు. అనంతరం చలో వరంగల్ రజతోత్సవ వేడుకలకు అసంఖ్యాకంగా తరలివస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులకై ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులలో వరంగల్ కు బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దోనూరి జనార్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,కొండ విజయ్ కుమార్ గౌడ్,పాక రాము,ముదుగుల నరసింహా,పాకలక్ష్మన్,మల్కాపురం లింగస్వామి,బొమ్మ కిష్టయ్య,పెంబళ్ల మల్లయ్య,సుంకరి శ్రీను,జూపెల్లి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీఐ.ఎస్ఐ లను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచల పట్టణ సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండేపల్లి నాగరాజుని.నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన గంజి స్వప్న ని భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలోటిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్,మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, భద్రాచల హొటల్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి బత్తుల కృష్ణారెడ్డి,భద్రాచల లాడ్జి అసోసియేషన్ మెంబర్ ధనకొండ ప్రసన్న ఓబీసీ సెల్ నాయకులు రాగం సుధాకర్, ఐ.ఎన్.టి.యు.సి నాయకులు మాగపూ రాజు,ఆర్జి సోషల్ మీడియా అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# మన్ కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్నబీజేపీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

మాన్ కి బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరెంద్ర మోదీ మాట్లాడుతూ పహాల్గాం ఉగ్రదాడి ఘటన పై దేశమంతా ఎంతో బాధ పడుతుందనిఉగ్రవాదంపై పోరులో భారతీయులంతా ఐక్యంగా ఉండాలని అన్నారు. ఈ దాడి వెనుక ఉన్న వారు ఎంతటి వారైనా సరే వారికి కఠిన శిక్ష తప్పదని అన్నారు. బాధిత కుటుంబాలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల బిజెపి అధ్యక్షులు కైరంకొండ అశోక్,మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షంగౌడ్ రాష్ట్ర సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి చినుకని మల్లేష్ యాదవ్ గుజ్జల సురేందర్ రెడ్డి ఉడుగు వెంకటేశం గౌడ్ రాధారపు సత్తయ్య కట్ట కృష్ణ దిండు భాస్కర్ గౌడ్ పబ్బు వంశీ గౌడ్ కడవేరు పాండు కొండూరు దుర్గయ్యా తదితరులు పాల్గొన్నారు.

# తడిసినధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

రైతులకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించి,తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు.ధాన్యం కొనుగోళ్లు ఎలా జరుగుతున్నాయని ఎమ్మార్వో, మార్కెట్ అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ధాన్యం ఆరబోయడానికి సీసీ(కాంక్రీట్ పనులను) పనులను చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి చౌటుప్పల్ తహసిల్దార్ హరికృష్ణ,ఆర్ఐ, మార్కెట్ కమిటీ సభ్యులు పబ్బు శ్రీకాంత్ గౌడ్,సప్పిడి సంజీవరెడ్డి,ఎండి గౌస్ ఖాన్, యంఏఓ నాగరాజు మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, పబ్బు రాజుగౌడ్,బోయ దేవేందర్ సుర్వి నర్సింహగౌడ్,కాసర్ల శ్రీనివాసరెడ్డి,చింతల సాయిలు మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉగ్ర దాడి పై పర్ణశాల ఉద్యోగులు నిరసన

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

పహల్గాంలో హిందువులపై జరిగిన ఉగ్రదాడి కి పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఉద్యోగులు ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఉగ్రవాదం సమూలంగా నశించి, మన భారత దేశం, దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, శత్రు దేశాలకు సద్బుద్ధి కలగాలని ఆకాంక్షిస్తూ స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి మూలవరులకు ప్రత్యేకముగా సహస్రనామార్చన, శ్రీ సంక్షేప రామాయణ పారాయణము, అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి వారికి అష్టోత్తర నామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. లోకా సమస్తా సుఖినోభవంతు, సర్వేజనా సుఖినోభవంతు అంటూ భక్తులు శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంఛార్జి అనిల్ కుమార్, కారంపూడి కిరణ్ కుమార్ ఆచార్యులు, శ్రీరంగం వెంకటాచార్యులు, నలదీగల నరసింహచార్యులు, సిబ్బంది శివ, రాము, తులసి, శేఖర్, సురేష్, రాఘవులు, నవీన్, రామిరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో మెడి లైఫ్ హాస్పిటల్ ద్వారా ఉచిత మెగా వైద్య శిబిరం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ బెల్లంపల్లి ఏసిపి రవికుమార్
ప్రజా గొంతుక న్యూస్ ( ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)



తాండూర్ మండలం ఆదివారంమాదారం పోలీస్ స్టేషన్ పరిధి నర్సపూర్ గ్రామపంచాయతీ అసలమాడా,బీర్సయిగూడ,గంగుపటేల్ గూడా,బెజ్జల,భోగడ గూడా,లి%శీ%గుపటెల్ గూడ,గంపలపల్లి,గంటలగూడా,లాస్పటలగూడ,దొడ్డిగూడా,నర్సపూర్,అబ్బాపూర్,రాంగూడ,కడెంబెర్గుడా, రోడగూడ,పల్లెవగూగూడ,ఎల్లయ్యగడ లలోని గూడెలలో పోలీస్ వారు మరియుమెడిలైఫ్ హాస్పిటల్ మంచిర్యాల వారి సహకారం తో500 కు పైగా గిరిజనులకు ఉచిత వైద్య శిభీరాన్ని ఏర్పాటు చేసినారుకార్యక్రమనికి ముఖ్య అతిధి గా పాల్గొన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ ఇంతమంచి కార్యక్రమం చేయడం చాలాసంతోష కరమణి గిరిజన సోదరులు సోదరి మణులు ఈ శిభిరం ని సాధ్వినియోగం చేసుకోవాలని కోరారు బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ మాట్లాడుతూరామగుండం పోలీస్ కమీషనరేట్ లో ఇలాంటి ప్రోగ్రాం చేపట్టిన తాండూర్ఈ సిఐ కుమార స్వామి ,మాదారం ఎస్సై సౌజన్య గార్లను ఏసీపీ రవి కుమార్ గ అభినందిచారుఅనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం తో ఆదివాసి మహిళలతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి భోజనం కార్యక్రమంలో పాల్గొన్నారుఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిసి ఉప అధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి మాజీ ఎంపీపీ సిరంగి శంకర్ పార్టీ మండల అధ్యక్షు లు ఎండి ఈసా , వైద్యులు, పోలీస్ సిబ్బంది, అధికారులు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఉరుము పడి ఎద్దు మృతి

ప్రజా గొంతుక న్యూస్
(మల్దకల్ )



మల్దకల్ మండల కేంద్రంలో ఈరోజు సాయంత్రం కురిసిన భారీ వర్షానికి మల్దకల్ గ్రామానికి చెందిన పుర్ర తిమ్మప్ప గారి ఎద్దు ఉరుము పడి చనిపోవడం జరిగింది.

# మావోలభారీసొరంగంబట్టబయలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టలో భారీ మావోయిస్టు సొరంగం గుర్తింపు సుమారు 1000 మంది తలదాచుకునే సామర్థ్యం, నీటి వసతి ఉన్నట్లు నిర్ధారణ ఆపరేషన్ కగార్ లో భాగంగా ఆరో రోజూ కొనసాగుతున్న కూంబింగ్ బలగాల రాకకు ముందే మావోయిస్టులు స్థావరం మార్చినట్లు అనుమానం ప్రతికూల వాతావరణంలోనూ కొనసాగుతున్న భద్రతా బలగాల ఆపరేషన్ తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని దండకారణ్యం కర్రెగుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న 'ఆపరేషన్ కగార్'లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మావోయిస్టులకు చెందిన ఒక భారీ సొరంగాన్ని భద్రతా బలగాలు గుర్తించాయి. గత ఆరు రోజులుగా విస్తృతంగా కొనసాగుతున్న కూంబింగ్ ఆపరేషన్‌లో భాగంగా ఈ రహస్య స్థావరం వెలుగు చూసింది.దాదాపు వెయ్యి మంది మావోయిస్టులు ఒకేసారి తలదాచుకునేందుకు వీలుగా ఈ సొరంగం నిర్మించినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నట్లు భావిస్తున్న ఈ సొరంగం లోపల విశ్రాంతి తీసుకోవడానికి ఏర్పాట్లు, మైదానం వంటి ప్రదేశాలతో పాటు కీలకమైన నీటి సదుపాయం కూడా ఉన్నట్లు భద్రతా బలగాలు గుర్తించాయి.ఈ ఆధారాలను బట్టి మావోయిస్టులు కొద్ది కాలంగా ఇక్కడే మకాం వేసి కార్యకలాపాలు సాగించి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు.మూడు రాష్ట్రాల (తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర) సరిహద్దుల్లో విస్తరించి ఉన్న కర్రెగుట్ట ప్రాంతం వ్యూహాత్మకంగా మావోయిస్టులకు కీలకమైనది. అయితే, భద్రతా బలగాల రాకను ముందుగానే పసిగట్టిన మావోయిస్టులు ఈ సొరంగాన్ని ఖాళీ చేసి వేరే ప్రాంతానికి మకాం మార్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సుమారు 20,000 మంది భద్రతా సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొంటున్నారు. మావోయిస్టు అగ్రనేత మడావి హిడ్మా సహా పలువురు కీలక నేతలు ఈ ప్రాంతంలోనే ఉన్నారన్న నిఘా వర్గాల సమాచారంతో బలగాలు గాలింపును ముమ్మరం చేశాయి.ప్రతికూల వాతావరణం, ఎండ తీవ్రత, భారీ వర్షం వంటి సవాళ్లను ఎదుర్కొంటూ బలగాలు ఆపరేషన్‌ను కొనసాగిస్తున్నాయి. మరోవైపు, ఈ ఆపరేషన్‌ను తక్షణమే నిలిపివేసి, చర్చలు జరపాలని పౌరహక్కుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుతం కర్రెగుట్ట ప్రాంతం భద్రతా బలగాల ఆధీనంలోకి వస్తుండగా, ఆపరేషన్ ఉత్కంఠభరితంగా కొనసాగుతోంది.

# ఉవ్వెత్తున ఎగిసిన శాంతి జ్వాల - పెహల్గాం ఉగ్రదాడికి సెయింట్ పీటర్ చర్చ్ సంఘీభావం

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 27 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



చుంచుపల్లి మండలంలోని రుద్రంపూర్ సెయింట్ పీటర్ చర్చ్ క్రైస్తవ సంఘం జమ్మూ-కాశ్మీర్‌లోని పెహల్గాంలో ఇటీవల జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ 2025 ఏప్రిల్ 27 ఆదివారం ఉదయం ఆరాధన అనంతరం కొవ్వొత్తుల నిరసన ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో చర్చి సభ్యులతో పాటు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చేతుల్లో వెలుగుతున్న కొవ్వొత్తులతో మౌనంగా సాగిన ఈ ప్రదర్శన ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సంఘీభావం చాటింది.చర్చి ఆవరణలో ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగింది. సంఘ సభ్యులు అమరవీరులకు నివాళులర్పిస్తూ, శాంతియుత వాతావరణం నెలకొనాలని ఆకాంక్షిస్తూ నినాదాలు చేశారు. మహిళలు, వృద్ధులు, యువకులు సైతం ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొనడం కనిపించింది.ఈ సందర్భంగా సెయింట్ పీటర్ చర్చ్ సంఘ కాపరి పి అనిల్ కుమార్ మాట్లాడుతూ, "పెహల్గాంలో అమాయక ప్రజలపై జరిగిన ఈ దాడి అత్యంత హేయమైన చర్య. మానవత్వం లేని ఉగ్రవాదుల పిరికిపంద చర్యలను మనమందరం ముక్తకంఠంతో ఖండించాలి. ఈ దుఃఖ సమయంలో మేము బాధితుల కుటుంబాలకు అండగా నిలుస్తున్నాము. శాంతి, సహనం మనందరి కర్తవ్యం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఏరియా జిఎం షాలెం రాజ్ మరియు చర్చ్ సెక్రెటరీ రవిరత్నరాజు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జమ్మూకాశ్మీర్ పహల్‌గామ్ లో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండించిన జుర్కి రమేష్ పటేల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

మతాలకతీత దేశం భారతదేశంబీ ఉగ్రవాదానికి సహకరించే వారిని కఠినంగా శిక్షించాలిప్రజా గొంతుక/ఏప్రిల్ 27



శంషాబాద్: జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలోని పహల్‌గామ్ ప్రాంతంలో జరిగిన కిరాతక ఉగ్రవాద దాడిని జుర్కి రమేష్ పటేల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,తీవ్రంగా ఖండించారు. ఈ దాడికి నిరసనగా ఆయన మాట్లాడుతూ, భారతదేశం ఒక మతానికి చెందిన దేశం కాకుండా, కులమతాలకతీతంగా సౌభాగ్యాన్ని కలిగి ఉన్న దేశం అని గుర్తుచేశారు.ఉగ్రవాదాన్ని నిరసించండి, సమాజం భద్రత కోసం కట్టుబడి ఉండండి" రమేష్ పటేల్, "భారతదేశం ఏకైక ప్రజాస్వామ్య దేశం. అందులోని ప్రతి ఒక్కరూ ఉగ్రవాదాన్ని నిరసించి, దేశ సమగ్రత కోసం కట్టుబడాలి" అని అన్నారు."ఉగ్రవాదం దేశానికి కీడు %-% వెంటనే చర్యలు తీసుకోవాలి""ఉగ్రవాదం, విద్వేషాలకు సహకరించేవారిపై తక్షణ చర్యలు తీసుకోవాలి. గాని, ఈ చర్యలు లేకుండా, విద్వేష వాదులు, తీరవాదులు తమ ఆటలను కొనసాగించడానికి అవకాశాలు పొందుతారు" అని ఆయన హెచ్చరించారు."దేశ సమగ్రతను కాపాడే కఠిన చర్యలు అవసరం""ఉగ్రవాదం, విద్వేషాలకు వ్యతిరేకంగా మనం సమయానికి నడుం బిగించి, దేశ సమగ్రతను కాపాడాలి. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని" అన్నారు."భద్రత కోసం దేశం మొత్తం కలిసినట్లుగా ఉండాలి""ఉగ్రవాదం మన దేశంలో దాడులకు కారణమవుతుంది. మనం దేశ భద్రత కోసం ప్రతి ఒక్కరూ కలిసినట్లుగా ఉండాలి" అని జుర్కి రమేష్ పటేల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తన సందేశాన్ని ముగించారు.

# బిజ్వారం శివారులో పిడుగుపాటుకు 15 పొట్టేలు మృతి

ప్రభుత్వం ఆదుకోవాలని లబోదిబో మంటూ విలపిస్తున్న రైతు ఆలూరు బుడ్డన్న
వీటి విలువ మూడు లక్షల వరకు ఉంటుందని అంచనా...
ప్రజా గొంతుక న్యూస్ (మల్దకల్)

మల్దకల్ మండలం బిజ్వారం గ్రామం నుండి బురెడ్డిపల్లి వైపు వెళ్లే రోడ్డు మార్గంలో బొట్లమారి తిప్ప దగ్గరలోని ఓ రైతు పొలంలో ఆలూరు బుడ్డన్న కు సంబంధించిన 15 పొట్టేలు మేత మేస్తుండగా ఆదివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షంలో ఒక్కసారిగా పెద్ద ఎత్తున పిడుగు(ఉరుము) పడటంతో 15 పొట్టేలు మృత్యువాత పడ్డాయి. దీనికి సంబంధించి రైతు ఆలూరు బుడ్డన్న కన్నీటి పర్యంతం తో మీడియాకు తెలుపుతూ.... ప్రకృతి వైపరీత్య ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షంలో పిడుగుపాటుకు 15 పొట్టేలు మృత్యువాత పడ్డాయని ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కోరారు.వీటి విలువ ఒక్కో పొట్టేలుకు సంబంధించి ? 20,000 ఉండగా మొత్తానికి కలిపి ? 3 లక్షల విలువ ఉంటుందని సమాచారం.



# ఉరుము పడి రెండు కోడె దూడలు ఒక ఆవు మృతి

ప్రజా గొంతుక న్యూస్ (మల్దకల్ )

మల్దకల్ మండలం మద్దెలబండ గ్రామంలో ఈరోజు సాయంత్రం కురిసిన భారీ వర్షం ఉరుములకు కుర్వ బచ్చులన్న గారి రెండు కోడె దూడలు ఒక ఆవు చనిపోవడం జరిగింది.



# 12 నెలల్లో బంగారం ధర భారీగా పడిపోయే అవకాశం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలు అంతకంతకూ పెరుగుతూ తారాస్థాయికి చేరాయి. భారత్లో అయితే 10 గ్రాముల పసిడి ధర ఏకంగా రూ.లక్ష దాటి తర్వాత కాస్త తగ్గింది. ఈ నేపథ్యంలో పెరుగుతున్న బంగారం ధరలతో ఆందోళన చెందుతున్న వారికి ఉపశమనం కలిగించే వారొకటి వచ్చింది. వచ్చే 12 నెలల్లో బంగారం ధర భారీగా పడిపోయే అవకాశం ఉందని కజకిస్థాన్ గోల్డ్ మైనింగ్ సంస్థ సాలిడ్ కోర్ రిసోర్సెస్ పీఎల్సీ సీఈఓ చెబుతున్నారు. 12 నెలల్లో బంగారం ధరలు (ఒక ఔన్స్) 2,500 డాలర్లకు చేరుకుంటుందని సాలిడ్ కోర్ రిసోర్సెస్ సీఈఓ 'విటాలీ నేసిస్' రాయిటర్స్తో చెప్పారు. అయితే 1,800 – 1,900 డాలర్ల స్థాయికి చేసే అవకాశం లేదు. సాధారణంగా బంగారంపై ఓ స్థాయి వరకు ప్రతిస్పందన ఉంటుంది. కానీ ప్రస్తుతం జరుగుతున్నది (ధరలు పెరగడం) ఓవర్ రియాక్షన్' అని కజకిస్థాన్ రెండో అతిపెద్ద గోల్డ్ మైనర్ సాలిడ్కోర్ నేసిస్ అంటున్నారు. నేసిస్ చెబుతున్నదాని ప్రకారం.. ఒక ఔన్స్ అంటే 28.3495 గ్రాముల బంగారం ధర 2,500 డాలర్లకు తగ్గుతుంది. అంటే 10 గ్రాముల ధర దాదాపు రూ.75,000 లకు దిగొస్తుంది. సాంప్రదాయకంగా రాజకీయ, ఆర్థిక అనిశ్చిత పరిస్థితులకు వ్యతిరేకంగా రక్షణ కవచంగా భావించే బంగారం ధర ఈ ఏడాది ఇప్పటివరకు దాదాపు 26 శాతం పెరిగింది. ఎందుకంటే యూఎస్ సుంకాలు మాంద్యం భయాలను రేకెత్తించాయి. ఈ క్రమంలో గత మంగళవారం అంతర్జాతీయ బులియన్ మార్కెట్లో ఔన్స్ బంగారం రికార్డు స్థాయిలో 3,500.05 డాలర్లను తాకింది.

# జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా అదృశ్యం

ప్రజాగొంతుక న్యూస్ ఏప్రిల్ 27, జవహర్ నగర్.



జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా అదృశ్యంపై కేసు నమోదు జరిగింది. జవహర్ నగర్ పోలీసుల వివరాల ప్రకారం...ఈ కేసు యొక్క వాఫిర్యాదుదారు అభిషేక్ అతను నేహా మిశ్రాను వివాహం చేసుకున్నానని, భర్త అభిషేక్, వయస్సు: 28 సంవత్సరాలు, వృత్తివిద్య జేఎస్టీయూ స్పార్క్ అకాడమీలో బ్యూటీషియన్ 26.04.2025 న సుమారు 08:00 గంటలకు, అతని భార్య ఇంటి నుండి బయలుదేరి, ఆమె ఎప్పటిలాగే పని చేయబోతోందని అతనికి తెలియజేసింది, కానీ ఆమె తిరిగి రాలేదు. అతను ఆమె నిర్వహణను సంప్రదించినప్పుడు, గత ఒక నెల పాటు నేహా మిశ్రా పనికి హాజరు కాలేదని వారు అతనికి సమాచారం ఇచ్చారు. తెలిసిన బంధువులు, స్నేహితులు, సుపరిచితమైన ప్రదేశాలలో శోధిస్తున్నప్పటికీ, ఆమె ఆచూకీ తెలియదు. అందువల్ల, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు అభ్యర్థించాడు. అందువల్ల కేసు %జ=% లో /2025 %ఖ/ా% కేసు నమోదు చేయబడింది. 501ఫిర్యాదుదారుల వివరాలు: అభిషేక్ మిశ్రా వయస్సు 29 సంవత్సరాలు, వృత్తి ప్రైవేట్ జాబ్, నివాసము జనప్రియా రెసిడెన్సీ, ప్లాట్ నెం: 503, కోవ్కూర్, అల్వాల్, మేడ్చల్, సెల్8247336689, 8328614201. 503, కోవ్కూర్, అల్వాల్ 7386393789 గల మహిళా ఆచూకీ తెలిసినచో ఈ నెంబర్ కి సమాచారం తెలియపరచగలరని పోలీసులు తెలిపారు.



# రహదారికి అడ్డంగా విరిగి పడిన భారీ వృక్షం

ప్రజా గొంతుక న్యూస్ (మల్దకల్)

గాలి వానకు గద్వాల–అయిజ ప్రధాన రహదారి వెంబడి బూడిదపాడు., అమరవాయి రోడ్డు మధ్యలో భారీ వృక్షం రోడ్డుకి అడ్డుగావిరిగి పడడంతో ఇబ్బందులకు గురవుతున్న వాహన దారులు,ప్రయాణికులు....

# పద్మశాలి అడ్వకేట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐ అండ్ డెంటల్ క్యాంప్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




పద్మశాలి అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐ అండ్ డెంటల్ క్యాప్ రిటైర్డ్ ఎంప్లాయిస్ భవన్ లో నిర్వహించారు.నామాల అశోక్ అధ్యక్షతన జనరల్ సెక్రటరీ మాచర్ల రంగయ్య జాయింట్ సెక్రటరీ రాపోలు భావనా ఋషి ట్రెజరర్ కర్నాటి గోరక్ నాథ్ ఆర్గనైజర్ సెక్రెటరీ సంజీవ్ మూర్తి నిర్వహించిన ఈ కార్యక్రమానికి పిఏ డబ్ల్యు ఏ చౌటుప్పల్ సభ్యులు చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకటాచలం ట్రెజర్ జల్ల రమేష్ తడక మోహన్ చేతన కానుగుల వెంకటయ్య ఆధ్వర్యంలో క్యాంప్ నిర్వహించడం జరిగినది. డాక్టర్ అరుణ్ కుమార్ డాక్టర్ రాహుల్ మరియు వారి బృందం చౌటుప్పల్ గ్రామస్తులకు కంటి పరీక్షలు మరియు డాక్టర్ భార్గవ్ దంత పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఉచితంగా కంటి అద్దాలు మరియు మందులు సరఫరా చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిఏ డబ్ల్యూఏ అధ్యక్షులు నామాల అశోక్ మరియు కార్యదర్శి మాచర్ల రంగయ్య మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని తెలియజేశారు. సభను ఉద్దేశించి పిఏ డబ్ల్యూఏ రాష్ట్రంలో ఉన్న సుమారు 2500 మంది న్యాయవాదులకు సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ చనిపోయిన ప్రతి న్యాయవాది కుటుంబానికి అంత్యక్రియల కోసం 20000 రూపాయలు నగదు ఇస్తారని న్యాయవాద కుటుంబంలోని పిల్లలకు 10వ తరగతి ఇంటర్ డిగ్రీ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన ఒక అబ్బాయి మరియు ఒక అమ్మాయి లకు స్కాలర్షిప్లు కొత్తగా ఎన్ రోల్ మెంట్ అయినా న్యాయవాదులకు ఉచితంగా లా బుక్స్ మరియు వృద్ధాప్యం లో ఉన్న న్యాయవాదులకు ఆర్థిక సహాయము వంటి నాలుగు సంక్షేమ పథకాలను హైకోర్టు న్యాయమూర్తి శ్రీ సుధా ద్వారా విడుదల చేయడం జరిగినది. కేవలం పద్మశాలిలకు కాకుండా అన్ని కులాల వారికి కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి ముందు ఉంటుందని తెలియజేశారు. సభను ఉద్దేశించి వెంకటాచలం పిఏ డబ్ల్యూఏ కార్యకలాపాలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిఏ డబ్ల్యు ఏ అధ్యక్షులు నామాల అశోక్ చౌటుప్పల్ కోర్టు ద్వారా బార్ అసోసియేషన్ కు సభాముఖంగా 15000 నగదు న్యాయవాదుల లాకర్ల కోసం అధ్యక్షుల వెంకటాచలం కు అందజేయడం జరిగినది.

# మహేశ్వరం:చలో వరంగల్ రజతోత్సవానికి గ్రామ స్థాయి నుండి మద్దతు.

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కెసిఆర్) పిలుపు మేరకు,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల ప్రకారం,చలో వరంగల్ రజతోత్సవ కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కోళ్ల పడకల్ గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలకటి రఘుపతి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ హనుగళ్ల చంద్ర,కోళ్ల పడకల్ మాజీ సర్పంచ్ హైతాబాద్ నరసింహ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ ఆవుల మల్లేష్,మాజీ వార్డు సభ్యులు,గులాబీ దళం యువ సైనికులు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థాయి నుండి మంచి ఉత్సాహంతో రజతోత్సవానికి మద్దతు తెలిపారు.

# చలో వరంగల్ కు తరలి వెళ్లిన గులాబీ దండు.

రజతోత్సవం సభలో పార్టీ కార్యచరణ ప్రకటించనున్న కెసిఆర్.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 27:




మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని గ్రామాల నుండి వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 వసంతాలు పూర్తి పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగే భారీ బహిరంగ సభ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. తెలంగాణ ఉద్యమం, స్వరాష్ట్రం సాధించి, 10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి తెలంగాణ ప్రజలను తెలంగాణను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ఉద్యమ సారధి, తెలంగాణ జాతిపిత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు కే దక్కుతుంది అనడంలో అతి శక్తి లేదు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన గెలవడం ఖాయమని, అలాగే వచ్చేసారి ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని శివంపేట మండల అధ్యక్షులు రమణ గౌడ్ పత్రికా ప్రకటనలో అన్నారు. శివంపేట మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కన ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. స్థానిక నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి జెండా ఊపి రజతోత్సవ సభకు తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్,తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్ రావు, నర్సాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మండలంలోని గ్రామాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, సభకు భారీ జన సమీకరణతో బయలుదేరడం జరిగింది.



# నూతన దిశకు కెసిఆర్ నేతృత్వంలో బిఆర్ఎస్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

వరంగల్:బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా,గ్రామాల నుంచి తరలి వెళ్ళిన గులాబీ శ్రేణులు వరంగల్ మహాసభకు బయలుదేరిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ రోజు,ఎస్ బి పల్లి గ్రామం:ఈ సందర్భంగా,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు జెండా ఎగురవేసి,మహాసభకు బయలుదేరి వెళ్ళారు. మండలంలోని పలు గ్రామాల నుంచి ఈ శ్రేణులు చేరుకున్నాయి. నాయకుల సందర్శన:ఎస్ బి పల్లి గ్రామం నుంచి బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుమ్మరిగూడెం పాండు (గ్రామ కమిటీ అధ్యక్షుడు),కడల శ్రీశైలం (యువజన విభాగం మండల అధ్యక్షుడు),జే కృష్ణ,ఎమ్మె నరసింహ,అంబటి కృష్ణయ్య,మియ్యాడ కుమార్, ఇతర ప్రముఖులు కూడా ఈ యాత్రలో భాగమయ్యారు. మహాసభ ప్రస్తావన: ఈ మహాసభలో ముఖ్యమంత్రి కెసిఆర్ పధవుల్లోకి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు కొత్త దిశా నిర్దేశం చేస్తారు. ఈ సమాజ చరిత్రలో గులాబీ ఉద్యమం మరో అద్భుతం సృష్టించబోతుంది.

# ఆదరణ సేవ ఫౌండేషన్ కి నిత్యవసర సరుకులు వితరణ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో లిఆదరణ సేవా ఫౌండేషన్ కి దొడ్డ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో రాజుల దేవరపాడు వాస్తవ్యులు దొడ్డ చలపతిరావు నాగమణి వివాహ వార్షికోత్సవ0 సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి నిత్యవసర సరుకులు అందజేసిన చలపతిరావు నాగమణి కి ప్రత్యేక ధన్యవాదాలు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి

# టీఆర్ఎస్‌పార్టీలేకుండాతెలంగాణనుఊహించుకోలేకపోతున్నాం

కేసీఆర్ పాలనలో సకలజనులు సంతోషంగా ఉన్నారు పిఏసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ మహేశ్వరం
పెద్దపులి నాగారం గ్రామంలో ఘనంగా బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు పిఏసిఎస్ చైర్మన్ మహేశ్వరం మంచే పాండు యాదవ్
వరంగల్ సభకు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)




తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన పార్టీ, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన పార్టీ, సకలజనులకు సంపూర్ణ సంక్షేమాన్ని అందించిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని పిఏసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ మహేశ్వరం బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని పెద్దపులి నాగారం గ్రామంలో గులాబీ జెండాను ఎగరవేసిన అనంతరం మాట్లాడారు. తెలంగాణ ప్రజల చిరకాల వంచను నెరవేర్చి, ప్రత్యేక రాష్ట్రాలు సాధించిన ఘనత విఆర్ఎస్ పార్టీకి దక్కిందని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. స్వరాష్ట్రంలో కెసిఆర్ పాలనలో అభివృద్ధిలోనే రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపామని అన్నారు. కెసిఆర్ పాలన తీరు దేశానికి ఆదర్శంగా నిలిచిందని, సకలజనులకు సంక్షేమ అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, బీసీ బందు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కెసిఆర్ కిట్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజల అభివృద్ధికి దోహదపడ్డాయని అభిప్రాయపడ్డారు. కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. టిఆర్ఎస్ పార్టీ అంటేనే తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ అని, ఎప్పటికైనా తెలంగాణ ప్రజల బాగోగులను చూచే ఏకైక పార్టీ గులాబీ పార్టీ అని అన్నారు. తెలంగాణ ప్రజల పార్టీ రజతోత్సవ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని, రజతోత్సవాన్ని తెలంగాణ ప్రజలు పండుగల భావిస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగానే వరంగల్లో నిర్వహిస్తున్న రజోత్సవ వేడుకలకు నియోజకవర్గాల నుంచి వేలాది మంది కార్యకర్తలు తరలి సభకు తరలి వస్తున్నారు. పిఏసిఎస్ చైర్మన్ మహేశ్వరం మంచే పాండు యాదవ్ . ప్రతి పల్లె నుంచి గులాబీ దండు వరంగల్ సభకు తరలివచ్చారని ఈ సందర్భంగా పలువురు నాయకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో.... బండారి లింగం ముదిరాజ్, ఆయిలా శివ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు, గుండెమోని పర్వతాలు, మాజీ వార్డు సభ్యులు, నందిపల్లి రాజు పార్టీ సీనియర్ నాయకులు, ఉస్మాన్ ఖాన్ నందుపల్లి మాజీ ఉప సర్పంచ్, షాబుద్దీన్ ఖాన్ పార్టీ సీనియర్ నాయకులు, పడమటి తండా లింగ్య నాయక్, చాన్ పాషా, అమీర్పేట రాములు, కమల్ ఖాన్, యాదగిరి రాజు, పడమటి తండా హనుమ, బండారి శేఖర్, పల్నాటి అశోక్ మాజీ వార్డు సభ్యులు, రేషన్ డీలర్ హాలీ నందుపల్లి, దేశపగ రమేష్, ఇమ్రాన్ ఖాన్, జావిద్ ఖాన్, కొమ్ము రాజు, నజీర్ గ?ఖాన్, ఏనుగు చెరువు తండా బాలు నాయక్ మాజీ వార్డు సభ్యులు, ఆయిల కుమార్, “”( మంగమూరి ఎల్లయ్య, నిడద వెల్లి రవి, దాసు, గాజులపల్లి చంద్రయ్య, కూరాటి బాలరాజ్, బూర్గుల నరసింహ,)”””శ్రీపాల్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు, వంశీ కృష్ణారెడ్డి పార్టీ సీనియర్ నాయకులు, శరత్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు, ఈ యొక్క కార్యక్రమంలో.... నాయకులు కార్యకర్తలు పెద్దలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# అనారోగ్యంతో బాధపడుతున్న ఆటో డ్రైవర్ కి చిరు సహాయం...

అమీర్అలీ ఫౌండేషన్ (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్ నాగార్జునసాగర్ నియోజక వర్గం: ఏప్రిల్: 27



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం మధారిగూడేం గ్రామనికి చెందిన ఆటో డ్రైవర్ హైమద్ గత కొంతకాలంగా నడవలేని పరిస్థితిలో మంచానికే పరిమితమై ఉన్నారని తెలియడంతో అమీర్అలీ ఫౌండేషన్ తరుపున యాభై కేజిల బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు అందించటం జరిగింది ఈ కార్యక్రమం లో పాల్గొన్న. మధారిగూడేం గ్రామ కార్యదర్శి ఘనపురం నిరంజన్ మాట్లాడుతూ అనారోగ్యంతో భాదపడుతున్న నిరుపేద కుటుంబాలకి చిరు సహాయంగా బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు అందించటం అభినందనీయం అన్నారుజిల్లా మైనారిటీ నాయకులు జానిపాష మాట్లాడుతూ అమీర్అలీ హౌస్ పెయింటర్ గా పనిచేస్తూ తన సంపాదనలో కొంత భాగం నిరాశ్రయులైన వృద్ధులకు అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకి కేటాయించి తన సోషల్ మీడియా మిత్రులు శ్రేయోభిలాషుల సహకారంతో తమ దృష్టికి వచ్చిన వారికి సహాయం అందించాలనే సంకల్పం గొప్పది నేటి యువతకి రక్తదానం మీద ఆవగాహన కల్పిస్తూ అత్యవసర సమయంలో రక్తదానం చేయిస్తు న్నా అమీర్అలీ ఫౌండేషన్ టీమ్ సభ్యులందరి పేరు పేరున కృతజ్ఞతలు అన్నారుఉపాధ్యాయులు ఏడుకొండలు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ మంచి చేయ్యాలనే సంకల్పం ఉంటే చాలు పదిమందికి సహాయం చేయ్యోచ్చూ అనినిరూపించిన అమీర్అలీ ఫౌండేషన్ సేవలు ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ గత కొంతకాలంగా నడవలేని స్థితిలో ఉన్న హైమద్ కుటుంబానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దాతలు సహాయం అందిచాలని విజ్ఞప్తి పని చేసుకోలేని స్థితిలో వారు ఉన్నారు మీరు చేసే చిరు సహాయం అయినా ఆ కుటుంబానికి చేయుత అవుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్.శ్రీను, జహీర్, ,గౌస్, షఫి, తదితరులు పాల్గొన్నారు

# జై బాపు - జై భీమ్ - జై సంవిధాన్ కార్యక్రమం మహేశ్వరం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహణ

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)




మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచెన్న లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో,కందుకూరు మండలం నేదునూరు బాచుపల్లి గ్రామంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమం ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. అనతరం సన్నబియ్యం కార్యక్రమంలో కార్యకర్తలందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా కిచెన్న లక్ష్మారెడ్డి మాట్లాడుతూ:-కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉందని,జై భీమ్,జై బాపు,జై సంవిధాన్ నినాదాలతో ముందుకు సాగుతోందని తెలిపారు.ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పెంచాలని పిలుపునిచ్చారు.రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర దేశ ప్రజలలో సమానత్వ భావనను బలపరిచిందని పేర్కొన్నారు.గత 11 ఏళ్లుగా బీజేపీ పార్టీ రాజ్యాంగ విలువలను ధ్వంసం చేసే ప్రయత్నం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు.పార్లమెంట్ వేదికగా కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ గారి పై చేసిన వ్యాఖ్యలను ఖండించారు.రాజ్యాంగాన్ని గౌరవించడం, పరిరక్షించడం కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతానికి చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు,యువజన నేతలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్

మాజీ కౌన్సిలర్ సుంకరి అరుణ రమేష్
ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 27)సూర్యాపేట:

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని శాంతియుత మార్గంలో రాష్ట్రాన్ని సాధించారని మాజీ కౌన్సిలర్ సుంకరి అరుణ రమేష్ అన్నారు. ఆదివారం వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ఆ వార్డు నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అనేక పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా అభివృద్ధి చేశారని చెప్పారు.కేసీఆర్ సారథ్యంలోనే ప్రత్యేక రాష్ట్రం కల సాకారమైందని తెలిపారు.నీళ్లు, నిధులు, నియామకాల్లో జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా 25 ఏళ్ల క్రితం తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భవించిందని అన్నారు.రజతోత్సవ సభకు అన్ని వర్గాల ప్రజలు తరలి వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ పెద్దపంగు స్వరూపరాణి శశికాంత్,నాయకులు నాగాచారి, మహేష్, కృష్ణారెడ్డి, విజయ్, శంకర్, శ్రీకాంత్, మధుసూదన్ రెడ్డి, కోటి, నిఖిల్, వీరభద్ర చారి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి, రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై కార్పొరేషన్ నాయకులతో కలిసి వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా మోదీ దేశంలోని వివిధ వ్యక్తులు, సంస్థల స్ఫూర్తిదాయక విజయాలు మరియు ప్రస్థానం గురించి తన ప్రసంగంలో క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాదుల దాడిని గురించి మాట్లాడుతూ కాశ్మీర్ లో గత కొన్ని సంవత్సరాల నుంచి అన్ని రంగాల ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారని, పర్యాటకుల సంఖ్య పెరగడంతో కాశ్మీర్ లోని ప్రజల ఆదాయ అవకాశాలు మెరుగయ్యాయని తిరిగి కాశ్మీర్ ప్రశాంతంగా ఉండడం చూసి దేశ శత్రువులు ఓర్వలేకపోయారని మళ్ళీ అంతా నాశనం చేయాలని పెద్ద కుట్రను అమలు చేశారని అన్నారు. ఉగ్రవాదం పై జరుగుతున్న ఈ పోరులో దేశ ఐక్యత, 140 కోట్ల మంది భారతీయుల సంఘీభావమే అతిపెద్ద బలమని తెలిపారు. ఉగ్రవాదం పై మన పోరాటంలో 140 కోట్ల మంది భారతీయులకు ప్రపంచం అండగా నిలుస్తుందని ఈ దాడికి పాల్పడిన వారి పైన, కుట్ర దారుల పైన కఠిన చర్యలు తీసుకుంటామని భారత ప్రజలకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్పొరేషన్ మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

# మేడే కార్యక్రమం జయప్రదం చేయండి...... సీఐటీయూ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మేడే కార్యక్రమం జయప్రదం చేయాలని మే 20వ తారీకు జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం శీలంనరసింహారావు పేర్కొన్నారు. బోడేపూడి భవనందు సిఐటియు కన్వీనర్ పడకంటి మురళి అధ్యక్షతన హాల్ అమాలీల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా మార్చి కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తున్నారన్నారు. కార్మిక చట్టాల కాపాడాలని, 8 గంటల పని విధానాన్ని అమలు పరచాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, హమాలీల కు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, హమాలీలకు ఉచిత విద్య, వైద్య సౌకర్యాలు కలపాలించాలని సివిల్ సప్లై కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మే 20వ తేదీ జరుగు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఈ సమ్మెలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యంలై, కార్మిక చట్టాలను కాపాడుకోవాలని మోడీ నిరంకుశ వైఖరి నుండి కార్మికులు కార్మిక చట్టాలను కాపాడుకోవాలని పిలిపించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మందసైదులు పాపినేని రామ నరసయ్య, అమాలి మేస్త్రులు నామాల శ్రీను రెడ్డప్పంగి జయ దుర్గయ్య రాము నాగమల్లేశ్వరరావు కృష్ణ హాల్ హమాలీలు తదితరులు పాల్గొన్నారు.





# వివాహిత మహిళ అదృశ్యం

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 27:

మెదక్ జిల్లా. శివంపేట మండలం చండీ గ్రామంలో వివాహిత మహిళ అదృష్టమైనట్టు స్థానిక ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే శివంపేట మండలం,చండి గ్రామానికి చెందిన సంధిగాని కళ్యాణి వయసు 26 సంవత్సరాలు, కులము ఎస్సీ, వెల్దుర్తి మండలం,దరిపల్లి గ్రామానికి చెందిన బాబుతో వివాహం జరిగింది. మనస్పర్థలతో ఏడాది కాలంగా చండీ గ్రామంలో తల్లిదండ్రుల వద్ద జీవనం సాగిస్తుంది. శనివారం మధ్యాహ్నం ఇంటి నుండి వెళ్లి తిరిగి కనిపించలేదు. కళ్యాణి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసుకొని విచారణ చేపడుతామని ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు.

# గూడెం లో అక్రమ మద్యం సిండికేట్ రాజ్యం

చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు! ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 27 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,




కొత్తగూడెం చుంచుపల్లి మండలంలో అక్రమ మద్యం వ్యాపారం యథేచ్ఛగా సాగుతోంది. అనుమతులు లేకుండా ఒక పెద్ద సిండికేట్ దళారులు ఈ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నా, సంబంధిత అధికారులు మాత్రం చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కొత్తగూడెం, చుంచుపల్లి మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో గుట్టుచప్పుడు కాకుండా అక్రమ మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ముఖ్యంగా రహస్య ప్రాంతాల్లో, శివారుల్లో ఈ దందా ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ అక్రమ వ్యాపారం వెనుక ఒక బలమైన సిండికేట్ ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక రాజకీయ నాయకులు, కొందరు అధికారుల అండదండలతోనే ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోందని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.అధికారులు మాత్రం తమకేమీ తెలియదన్నట్టుగా వ్యవహరించడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ మద్యం విక్రయాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని, యువత మద్యానికి బానిసలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.“ సింగరేణి ప్రాంతాలైన కొత్తగూడెం, రామవరం ,త్రీ ఇంక్లైన్ రుద్రంపూర్ ,పెనగడప గౌతమ్ పూర్ ప్రాంతాలలో బహిరంగంగానే అక్రమ మద్యం అమ్ముతున్నారు. దీనివల్ల పిల్లలు చెడు అలవాట్లకు బానిసలవుతున్నారు. అధికారులకు చెప్పినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ అక్రమ మద్యం వ్యాపారం వల్ల ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి భారీగా గండి పడుతోంది. అంతేకాకుండా, నాణ్యత లేని కల్తీ మద్యం విక్రయించడం వల్ల ప్రజల ఆరోగ్యం కూడా ప్రమాదంలో పడుతోంది. అయినా, సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు, ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనేది ప్రశ్నార్థకంగా మారింది.కొత్తగూడెం ప్రాంతంలో అక్రమ మద్యం సిండికేట్‌ను అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఈ అక్రమ దందాపై సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఈ అక్రమ మద్యం వ్యాపారం మరింత విస్తరించే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. మరి అధికారులు ఎప్పుడు కళ్లు తెరుస్తారో వేచి చూడాలి..




# బాచుపల్లి గ్రామంలో.జై బాపు జై భీమ్ జై సంవిధాన్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచెన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కందుకూరు మండలం నేదునూరు బాచుపల్లి గ్రామంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ సమావేశానికి పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు %ల% టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు అనంతరం సన్నబియ్యం- సహపంక్తి భోజనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కిచెన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. జై భీమ్ జై బాబు జై సంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తుందని అన్నారు.ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న మోడీ ప్రభుత్వం విధానాలను ప్రజలు వివరించాలని పార్టీ నేతలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ భారత్ జోడయాత్ర ద్వారా దేశ ప్రజలను సమనత్వం చైతన్యవంతం చేశారని అన్నారు. 11 ఏళ్లగా రాజ్యాంగాన్ని, రాజ్యాంగ విలువలని కాలగర్భంలో కలిపేసే ప్రయత్నం బిజెపి చేస్తుందని మండిపడ్డారు.ఇనవరిలో పార్లమెంట్ వేదికగా కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వాక్యాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు రాజ్యాంగ విలువలని గౌరవిస్తూ రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత కాంగ్రెస్ తీసుకుందని అన్నారు.





# రెపరెపలాడిన గులాబీ జెండా కదం తొక్కిన గులాబీ దండు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో ఛలో వరంగల్ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సురుకంటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి జెండా ఊపి ప్రారంభించాయి.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జెనిగల నరసింహ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా 2001 లో తెలంగాణ జాతిపిత కేసీఆర్ ఆధ్వర్యంలో స్థాపించబడిన బిఆర్ఎస్ పార్టీ అనంతరం ఎన్నో ఆటుపోట్లు,త్యాగాల నడుమ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని,అదే స్ఫూర్తితో అకుంఠిత దీక్షతో బంగారు తెలంగాణగా మార్చిన మహనేత కేసీఆర్ అని కొనియాడారు.సీనియర్ నాయకులు దోనూరి జంగారెడ్డి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర సంక్షేమం,అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీ వల్లనే సాధ్యమని వ్యాఖ్యానించారు.సీనియర్ నాయకులు తోర్పునూరి బాల్ రాజ్ గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ దలపతి కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలు ప్రజల్లో ఆదరణ పొందాయని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పూర్తిగా తీసివేశారని చాలా అన్యాయమని అన్నారు. రాబోవు కాలంలో మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపడుతారని బాలరాజ్ అన్నారు.అనంతరం చలో వరంగల్ రజతోత్సవ వేడుకలకు అసంఖ్యాకంగా తరలివస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులకై ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులలో వరంగల్ కు బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దోనూరి జనార్దన్ రెడ్డి,మాజీ సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,కొండ విజయ్ కుమార్ గౌడ్,పాక రాము,ముదుగుల నరసింహ,పాకలక్ష్మన్,మల్యాపురం లింగస్వామి,బొమ్మ కిష్టయ్య,పెంబళ్ల మల్లయ్య,సుంకరి శ్రీను,జూపెల్లి గణేష్, తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలపై... వినతి పత్రం

మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని కాలనీలా అభివృద్ధి కార్యక్రమాల పై రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కి వినతి పత్రాలు అందజేసిన పలు కాలనీలో ప్రెసిడెంట్లు..

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ కాలనీల అధ్యక్షులు తమ కాలనీలలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలపై వినతి పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర టియుఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి కి అందజేశారు... ఈ సందర్భంగా పలు కాలనీల ప్రెసిడెంట్లు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మీర్పేట్ గ్రామపంచాయతీ మరియు మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పడినప్పటికీ గతం నుండి ఇప్పటివరకు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేస్తూ గతం కంటే ఇప్పుడు కాలనీల విస్తరణ జనసంఖ్య పెరిగింది, కావున వాటి రిత్యా పలు సిసి రోడ్లు మరియు డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరిచే విధంగా తీర్చిదిద్దాలని సమావేశంలో పలు కాలనీలో ప్రెసిడెంట్లు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గారిని కోరడం జరిగింది.. ఈ సందర్భంగా రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ గతం కంటే ఇప్పుడు కాలనీల విస్తరణ పెరిగింది. మీరు తెచ్చినటువంటి అంశాలను మరియు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి త్వరలో రాష్ట్ర ప్రభుత్వానికి తెలియపరుస్తూ నేను చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నటువంటి కార్పొరేషన్ ద్వారా కాలనీలో అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేసిన కాలనీ ప్రెసిడెంట్లు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గారిని శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కవిత బాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఫ్లోర్ లీడర్ గోవర్ధన్ రెడ్డి, చీఫ్ అడ్వైజర్ రాఘవరావు, ఎన్.బి.ఆర్ కాలనీ ప్రెసిడెంట్ సుబ్బయ్య, ఆదిత్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, మారుతీ నగర్ కాలనీ ప్రెసిడెంట్ నరసింహ చారి, గౌతమ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ అంజల్ రావు, జగదీశ్వర్, నరేందర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తుగోడకూలియువకుడి మృతి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 27 :



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ప్రమాదవశాత్తు గోడకూలి మృతి చెందిన మాందారిపల్లి నాగరాజు(30) వివరాలకు వెళితే మండల కేంద్రానికి చెందిన మాందారిపల్లి నాగరాజు కూలి పని నిమిత్తం కన్నపురం రాజా వీర్ కు చెందిన పాత ఇంటి కిటికీలను గోడలను కూల్చేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు గోడకూలి నాగరాజు అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడికి ఇద్దరు కూతుళ్లు ఉండగా కష్టముందు కూలి పని చేస్తున్న నాగరాజు క్షణాల్లో మృతి చెందడంతో విషాదఛాయలు మిన్నంటాయి కుటుంబ సభ్యుల రోదనలు బంధువుల కన్నీటి ఏడ్పులు మండల కేంద్రంలో మిన్నంటాయి.

# ఉగ్రవాద దిష్టిబొమ్మను దగ్ధం చేసిన సిపిఎం

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి మంద అశోక్



ఈనెల 22వ తారీఖున జమ్మూ కాశ్మీర్ లోని పహల్ గామ్ కు పర్యటనకు వచ్చిన పర్యాటకులను పాకిస్తాన్ కు చెందిన లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థకు చెందిన ఉగ్రవాదులు అత్యంత విచక్షణ రహితంగా జరిపిన కాల్పుల్లో 26 మంది భారతీయులు మరణించారు. ఉగ్రవాద చర్యను సిపిఎం మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తూ ఆదివారం సిపిఎం ఆఫీసు నుండి బోసు బొమ్మ సెంటర్ వరకు నిరసన ర్యాలీ చేసి బోసు బొమ్మ సెంటర్లో ఉగ్రవాద దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం బోనకల్ మండల కార్యదర్శి కిలారు సురేష్ మాట్లాడుతూ పర్యటన నిమిత్తం వచ్చిన పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరపటం అత్యంత హేయమైన చర్యని భారత భద్రత దళాల లోపం స్పష్టంగా కనిపిస్తుందని భద్రతా దళాల లోపంపై, ఉగ్రవాదుల విచక్షణ రహిత కాల్పులపై భారత ప్రభుత్వం భారత ప్రజలకు సమాధానం చెప్పాలని, అత్యంత త్వరగా పర్యటకులపై కాల్పులు జరిపిన ఉగ్రవాదులను పట్టుకొని కోర్టులో విచారణ పేరిట కాలం వృధా చేయకుండా వెంటనే ఉరితీయాలని ఉగ్రవాదులను టెర్రరిజాన్ని కూకటి వేళ్లతో రూపుమాపే బాధ్యత భద్రతా దళాలపై కేంద్ర ప్రభుత్వంపై ఉన్నదని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పిల్లలమర్రి వెంకట అప్పారావు, కూచిపూడి మురళి గుగులోతు నరేష్ దొండపాటి సత్యనారాయణ తెల్లాకుల శ్రీనివాసరావు సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు బుర్ధుల అప్పారావు,పలువల హరికిషన్ రావు చలమల అజయ్ కుమార్ బొప్పాల రమేష్ ఉప్పర శ్రీను ఉప్పర నవ్య గద్దె రామారావు కొండేటి అప్పారావు రచ్చ శివ ఎస్.కె షీలార్ చేపూరి వెంకటేశ్వర్లు కంసాని సూర్యప్రకాశరావు తదితరులు ఉగ్రవాద దిష్టిబొమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కేసీఆర్ హయాంలోనే అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి

37వ వార్డు నుండి బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలి వెళ్లిన నాయకులు

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 27)సూర్యాపేట :



మాజీ సీఎం కేసీఆర్ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని సూర్యాపేట పట్టణంలోని 37వ వార్డ్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అనంతుల దుర్గాప్రసాద్ గౌడ్ అన్నారు.ఆదివారం వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ఆ వార్డ్ నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన బీఆర్ఎస్ పార్టీ అధినేత,మాజీ సీఎం కేసీఆర్ ప్రసంగం కోసం రాష్ట్రమంతా ఎదురు చూస్తుందని అన్నారు.చరిత్రలో నిలిచిపోయేలా ఈ సభ జరగనుందని అన్నారు.నాడు కేసీఆర్ ఆధ్వర్యంలో స్వరాష్ట్రం కోసం అలు పెరుగని పోరాటాలు చేశారన్నారు. ప్రత్యేక రాష్ట్రం సాధించిన తర్వాత తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ దేశానికి ఆదర్శంగా నిలిపిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ వార్డ్ కార్యదర్శి ఎలుగూరి నాగేందర్, నాయకులు రాచకొండ నరేష్, గోవర్ధన్, వెంకటేశ్వర్లు, తండు వేణు, చెరుకు బాలకృష్ణ, అవినాష్, రవి, బాలు, వెంకన్న, ప్రవీణ్, యశ్వంత్, అభిరామ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండలో నకిలీ వైద్య సేవలపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ తనిఖీలు

తెలంగాణ మెడికల్ కౌన్సిల్ పబ్లిక్ రిలేషన్స్ కమిటీ చైర్మన్ డా. వి. నరేష్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-




హన్మకొండ జిల్లాలో అనర్హులు వైద్య సేవలపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ పబ్లిక్ రిలేషన్స్ కమిటీ చైర్మన్డా. వి. నరేష్ కుమార్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా. అన్వర్ మియా, డా. వెంకటస్వామి, డా. మధన్ మోహన్ నేతృత్వంలో తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో మూడు నకిలీ క్లినిక్లు గుర్తించారు.1) అమైరా క్లినిక్, కే.యూ.ఎక్స్ రోడ్: ఫజ్ షైక్, ఇమ్రాన్ ఖాన్ లు డెర్మటాలజీ, హెయిర్ ట్రాన్స్ప్లాంటేషన్ లాంటి సేవలు అనుమతి లేకుండా అందిస్తున్నారు.2) శ్రీనివాస క్లినిక్, భీమారం: ఇ. శ్రీనివాస్ అనర్హుడిగా క్లినిక్ నిర్వహిస్తున్నారు.3) ఎస్ఆర్ఆర్ దయాగ్నోస్టిక్ సెంటర్, ఎర్రగట్టుగుట్ట: బి. అనిల్ వైద్యుల పర్యవేక్షణ లేకుండా ల్యాబ్ నిర్వహిస్తున్నారు.తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ప్రకారం, జాతీయ వైద్య కమిషన్ చట్టం (ఎన్ ఎం సి) సెక్షన్లు 34, 54, తెలంగాణ స్టేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ చట్టం ( టీఎస్ఎంఆర్పి ) సెక్షన్ 22 ప్రకారం కేసులు నమోదు చేయనట్లు డా. నరేష్ కుమార్ తెలిపారు."ఎమ్.డి డెర్మటాలజీ లేదా ఎం.సి.హెచ్ ప్లాస్టిక్ సర్జరీ చేసిన డాక్టర్లు మాత్రమే లేజర్, హెయిర్ ట్రాన్స్ప్లాంటేషన్ వంటి చికిత్సలు చేయగలరు. అనర్హులు చేస్తే చట్టరీత్యా నేరం." ప్రజలకు సూచనలు: వైద్య సేవల ముందు అర్హతలు చెక్ చేయండి. అనుమానాస్పద సేవల గురించి తెలంగాణ మెడికల్ కౌన్సిల్ అధికారులకు సమాచారం ఇవ్వండి.ఫిర్యాదులకు:91543 82727

# ప్రభుత్వ ఆర్థిక సహాయ చెక్కును అందజేసిన శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల్ గుమ్మడవెల్లి గ్రామ వాస్తవ్యులు పాలమూరి అనసూయ మోకాల చిప్పల శస్త్ర చికిత్స అవసరార్థం ఈరోజు నాదర్గుల్ లోని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో ప్రభుత్వ ఆర్థిక సహాయ చెక్కును బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు చేతుల మీదుగా మాజీ సర్పంచ్ ప్రభాకర్ తో కలిసి అనసూయ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ ఇంట్లో సన్నబియ్యం విందు భోజనం

జైబాపు- జైభీమ్ కార్యక్రమంలో కిచ్చెన్న అన్ని వర్గాలకు అందే రాజ్యాంగ ఫలాలు అంబేద్కర్ పుణ్యమే: కేఎల్ఆర్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)





భారత రాజ్యాంగం ఇచ్చిన ఫలాలతోనే నేడు ప్రభుత్వ, రాజకీయ పదవులు అందుతున్నాయని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.కందుకూర్ మండలం మన్నెగూడ తండాలో నేనవత్ జెమ్లాదేవి, జెమ్లా ఇంట్లో సన్నబియ్యం- సహపంక్తి భోజన కార్యక్రమంలో కేఎల్ఆర్ పాల్గొన్నారు.తండాలో మహిళలు, చిన్నారులను పలకరించి.. ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు లేని వారికి ఇప్పిస్తానని కిచ్చెన్న హామీ ఇచ్చారు.అంతకు ముందు నేదునూర్ గ్రామంలో జరిగిన జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో మాట్లాడుతూ.... అట్టడుగు వర్గాలకు భూములు, ఇండ్లు ఇచ్చారని నాటి ప్రధాని ఇందిరాగాంధీ గుర్తు చేశారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సన్నబియ్యం పేదోడికి పెట్టాలని.. ఇందిరమ్మ ఇళ్లు, స్థలాలు ఇవ్వాలని తలచారని లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.సమసమాజ నిర్మాణం సమానత్వంతోనే సాధ్యమని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేద, బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లు, ఉద్యోగ అవకాశాలు కల్పించారని ఆయన కొనియాడారు.భీమ్ రావ్ జీ ఇచ్చిన రాజ్యాంగ స్ఫూర్తితోనే ప్రభుత్వ పదవులు, మార్కెట్ కమిటీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు స్థానం దక్కుతుందని మహేశ్వరం బాపు అన్నారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేసి ఆయా ఉపకులాలకు న్యాయం చేసిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు కేఎల్ఆర్.తప్పకుండా ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేస్తామని చెప్పారు.ప్రభుత్వ పథకాలు రైతురుణమాఫీ, ఉచిత విద్యుత్, సన్నబియ్యం, గ్యాస్ అందే ఫోటోలను బోర్డులుగా పెట్టాలని స్థానిక నాయకులకు లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీలు, ఇందిరమ్మ కమిటీ, గ్రామ కమిటీలు సహా స్థానికుల ప్రజలు పెద్ద ఎత్తున్న కేఎల్ఆర్ కు ఘన స్వాగతం పలికారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మధిర వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐ ఆర్ సి ఎస్) సభ్యులు కుంచం కృష్ణారావు మధిర వారి ఆధ్వర్యంలో జమ్ముల కోటేశ్వరరావు సరిత ల కుమారుడు కీర్తిశేషులు సాధ్వి చౌదరి పుట్టినరోజు సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి అక్క ,బావ పోట్రు సాయికిరణ్, కావ్య మరియు లక్ష్మీ నైనిక వారి ఆర్థిక సహకారంతో మధిర లోని ఆదరణ ఫౌండేషన్ మరియు ఆర్కే ఫౌండేషన్ లో ఆశ్రయం పొందుతున్న మానసిక వికలాంగులకు మరియు వృద్ధులకు రుచికరమైన భోజనంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయబడినది ఈ కార్యక్రమంలో జంగా నరసింహారెడ్డి మహంకాళి వెంకట శ్రీనివాసరావు దాచేపల్లి రాము కస్తాల సతీష్ పాల్గొనడం జరిగింది.

# ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్

వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ ఇంచార్జ్ తుమ్మరపల్లి రమేష్వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ సోషల్ మీడియా ఇన్చార్జ్ మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):వరంగల్ తూర్పు తెలంగాణ వరంగల్ తొలి మేయర్,మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో రజతోత్సవ సభకు బయలుదేరిన 41వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని శాంతియుత మార్గంలో రాష్ట్రాన్ని సాధించారని 41వ డివిజన్ ఇంచార్జ్ తుమ్మరపల్లి రమేష్,41వ డివిజన్ సోషల్ మీడియా ఇంచార్జ్,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ అన్నారు.ఆదివారం వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు 41వ డివిజన్ నుండి పార్టీ నాయకులు,కార్యకర్తలు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అనేక పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా అభివృద్ధి చేశారని చెప్పారు.కేసీఆర్ సారథ్యంలోనే ప్రత్యేక రాష్ట్రం కల సాకారమైందని తెలిపారు.నీళ్లు,నిధులు,నియామకాల్లో జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా 25 ఏళ్ల క్రితం తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భవించిందని అన్నారు.రజతోత్సవ సభకు అన్ని వర్గాల ప్రజలు తరలి వెళ్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంద సతీష్,పోలేపాక భాస్కర్,లక్క సురేందర్,కోట కృష్ణంరాజు,మహమ్మద్ నసీర్,41వ డివిజన్ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# పిడుగు పడి కోడెదూడ మృతి...

## పుల్లుగాల కర్రెప్ప కోడెదూడ,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఒక 27 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండల పరిధిలోని ఉ ముత్యాల గ్రామంలో నేడు 4 గంటల సమయంలో పొలం దగ్గర చెట్టుకు కట్టేసిన కోడెదుదా 50000 రూపాయల విలువ చేసే ఈ దూడ పిడుగు పాటుకు మృతి చెందింది. ఈ రైతుకు తక్షణమే ప్రభుత్వం సహాయం చేయాలని ఆయన కోరారు.

# ఆర్టీసీ బస్సును ఢీకొన్న కారు ఒకరు మృతి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 27:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామ సమీపంలోని గల జీవన్ దివ్య ఫంక్షన్ దగ్గర ప్రధాన రహదారిపై ఆదివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే స్థానిక ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామానికి చెందిన శ్రావణ్ కుమార్ వయస్సు 19 సంవత్సరాలు, తూప్రాన్ లో షాపింగ్ చేసుకొని నర్సాపూర్ వైపు వస్తుండగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును డీ కొనడంతో తీవ్రంగా గాయాల పాలయ్యాడు. మెరుగైన వైద్య చికిత్స కోసం 108 అంబులెన్స్లో తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తునంగా మధ్య మార్గంలో మృతి చెందాడు. ఆర్టీసీ బస్సులో ఉన్న ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయి. శివంపేట మండల స్థానిక ఎస్సై మధుకర్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# కొండారెడ్డిపల్లి నుండి...చలో వరంగల్ కు తరలివెళ్లిన గులాబీ దండు.

రజతోత్సవం సభలో పార్టీ కార్యచరణ ప్రకటించనున్న కెసిఆర్. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)




రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామం నుండి పెద్ద ఎత్తున ప్రేమ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు గులాబీ దళం పెద్ద ఎత్తున వెళ్లడం జరిగింది ఉదయం 6 గంటలకు బయలుదేరి. మధ్యాహ్నం వనభోజనాలు చేసుకున్న అనంతరం. వరంగల్ కి చేరుకొని సభ ప్రాంగణంలో.... గులాబీ మయంతో సభ ప్రాంగణం నిండిపోయిన ఒక కన్నుల పండుగ లాగా... కనిపించింది అంటూ ప్రేమ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నేడు అనగా ఏప్రిల్ 27 రోజున మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని గ్రామాల నుండి వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 వసంతాలు పూర్తి పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగే భారీ బహిరంగ సభ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. తెలంగాణ ఉద్యమం, స్వరాష్ట్రం సాధించి, 10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి తెలంగాణ ప్రజలను తెలంగాణను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ఉద్యమ సారధి, తెలంగాణ జాతిపిత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు కే దక్కుతుంది అనడంలో అతి శక్తి లేదు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన గెలవడం ఖాయమని, అలాగే వచ్చేసారి ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని శివంపేట మండల అధ్యక్షులు రమణ గౌడ్ పత్రికా ప్రకటనలో అన్నారు. శివంపేట మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కన ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. స్థానిక కొండారెడ్డిపల్లి ప్రేమ్ కుమార్ గౌడ్ జెండా ఊపి రజతోత్సవ సభకు తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో..... గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున సభకు తరలి వెళ్లడం జరిగింది

# చలో వరంగల్ కు కదం తొక్కిన గులాబీ దండు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర మధిర మండలం వంగవీడు గ్రామం నుండి ఛలో వరంగల్ రజతోత్సవ వేడుకకు గ్రామ తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల పద్మావతి-వీరారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా 2001 లో తెలంగాణ జాతిపిత కేసీఆర్ ఆధ్వర్యంలో స్థాపించబడిన బిఆర్ఎస్ పార్టీ అనంతరం ఎన్నో ఆటుపోట్లు త్యాగాల నడుమ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అదే స్ఫూర్తితో అకుంఠిత దీక్షతో బంగారు తెలంగాణగా మార్చిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు. సీనియర్ నాయకులు తాజా మాజీ ఉపసర్పంచ్ దర్శి మురళి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర సంక్షేమం అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీ వల్లనే సాధ్యమని వ్యాఖ్యానించరు బిఆర్ఎస్ దలపతి కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలు ప్రజల్లో ఆదరణ పొందాయని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పూర్తిగా తీసివేశారని చాలా అన్యాయమని అన్నారు. రాబోవు కాలంలో మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపడుతారని అన్నారు. అనంతరం చలో వరంగల్ రజతోత్సవ వేడుకలకు అభిమానులకై ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులలో వరంగల్ కు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి..

### జీలకుంట గ్రామస్తులు కోవతులతో ర్యాలీ

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



జమ్మూకాశ్మీర్‌లోని పహాల్గాంప్రాంతంలో అమాయక టూరిస్ట్ లపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఓదెల మండలం జీలకుంట గ్రామంలో శనివారం రాత్రి హిందువులు తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మానవత్వాన్ని మంటగలిపే హేయమైన చర్యగా ఈ దాడిని అభివర్ణించిన హిందువులు ఇది కేవలం ప్రాణాలను మాత్రమే కాదు, దేశ గుండెను గాయపర్చే కుట్ర, అంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు, ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించడమే భారతదేశం ముందున్న అత్యవసరమైన బాధ్యతగా పేర్కొంటూ, దేశం మొత్తం ఒక్కటై ఉగ్రవాదాన్ని ఎదిరించాలి, అని ప్రజలకు పిలుపునిచ్చారు. కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. దేశ భద్రతను ధ్వంసం చేయాలనే శత్రు శక్తుల ప్రయత్నాలను ప్రజల ఐక్యతతో తిప్పికొట్టాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. పహాల్గాం ఘటనలో ప్రాణాలు కోల్పోయిన అమాయకుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ప్రతి బలిదానం వెనుక ఒక కుటుంబం కన్నీరు మున్నీరుగా విలవిల్లాడుతోంది. వారి బాధ మాటల్లో వ్యక్తం చేయలేం అని భావోద్వేగంతో స్పందించారు ఈ దారుణానికి పాల్పడిన వారిని, కుట్ర పన్నిన శక్తులను గుర్తించి ప్రభుత్వ యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశ శత్రువులకు కఠిన శిక్షలే సరైన సమాధానం అని హితవు పలికారు. ఈ సందర్భంగా దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీర సైనికులకు ఘన నివాళులు అర్పించి హిందువులు వీరుల త్యాగం వృథా కాకూడదు. వారి ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్క భారతీయుడు కట్టుబడి ఉండాలి, అని హిందూ ధర్మ పరిరక్షణ సమితి నాయకులు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి నాయకులు బిజెపి నాయకులు టిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వేసవి కాలంలో.... పిల్లల పట్ల జాగ్రత్త వహించండి

తల్లిదండ్రుల పర్యవేక్షణలో... చూడాలి

తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని... పలు గ్రామాలలో.. వేసవి సెలవులు ప్రకటించిన సందర్భంగా కొన్ని గ్రామాలలో చెరువులలో.. మరియు ఇతర సిమ్మింగ్ పూల్స్ లలో ఈతలు కొట్టడం అలాగే క్రికెట్ అంటూ ఎండలో తిరగటం వలన చిన్నపిల్లలకి వడదెబ్బ తగిలే అవకాశం ఎక్కువ ఉంది కాబట్టి తల్లిదండ్రులు పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా మీరు ఎక్కడికి వెళ్ళినా కూడా మీ యొక్క పర్యవేక్షణలోనే మీ పిల్లలు ఉండాలని కోరుకుంటూ.... మీ చిక్కిరి శ్రీకాంత్ తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్

## బిఆర్ఎస్ రజతోత్సవ సభ సరికొత్త చరిత్ర సృష్టించబోతోంది.

పాపన్నపేట బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్.

ప్రజాగొంతుక(పాపన్నపేట ఏప్రిల్ 27)



పల్లె పల్లెనా. గుబాలించిన గులాబీ జెండాలే ప్రతిదారి గులాబీ మయమై వరంగల్ పయనమే అంటూ మండల కేంద్రమైన పాపన్నపేట గ్రామ బిఆర్ఎస్ .నాయకులు ఆదివారం వరంగల్ సభకు అట్టహాసంగా అన్ని వర్గాలను కలుపుకొని వెళ్లారు ఈ సందర్భంగా నాయకులు పాపన్నపేట మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్ మాట్లాడుతూ 25వ వసంతాల బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవాన్ని. చరిత్ర చెప్పుకునేలా విజయవంతం కాబోతుందని వారు అన్నారు రాష్ట్ర రాజకీయాలలో బిఆర్ఎస్ . రజతో త్సవ. సభ సరికొత్త చరిత్ర సృష్టించబోతుందని వారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తూ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని వారు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోయామని ప్రజలు ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్. పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు వరంగల్ సభకు బయలుదేరిన వారిలో పాపన్నపేట మాజీ ఉప సర్పంచ్ బాలరాజ్, మైనార్టీ నాయకులు ఎండీ నిజమోద్దీన్, సుంకరి కిష్టయ్య,, రంగంపేట్ శ్రీనివాస్,ఉప్పరి వెంకటేశం,కమ్మరి సాయిలు, శ్రీనివాస్, లింగం తదితరులు ఉన్నారు.

## దుకాణం లో అమ్మకానికి అంగన్వాడి కోడిగుడ్లు..



ప్రజా గొంతుక,చౌడాపూర్:చిన్నారులు, గర్భిణులు,బాలింతలకు అందించే అంగన్‌వాడీ కోడి గుడ్లను దుకాణం లో అమ్మడానికి పెట్టిన వైనం వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలో సంచలనంగా మారింది.ప్రభుత్వం ఇచ్చే అంగన్ వాడీ గుడ్లకు మార్క్ వేసి వాటిని కేంద్రాలకు సరఫరా చేస్తోంది. అయితే.. వాటిని గమనించకుండా ఓ కిరణం దుకాణం లో అమ్ముకుంటున్నారు.గుడ్ల ను బహిరంగంగా విక్రయిస్తున్నారు.చిన్నారులు, గర్భిణులకు అందించే గుడ్లు,పౌష్టికాహారం పక్కదారి పట్టి కిరాణా దుకాణాలకు చేరుతున్నాయి.చిన్నారులకు పౌష్టికాహారం అందించేందుకు అంగన్వాడి సెంటర్ల ద్వారా నిత్యం ఇచ్చే కోడిగుడ్లను బహిరంగంగా కిరణ దుకాణం లో అమ్మకానికి ఓ వ్యాపారి పెట్టాడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.అయితే ప్రభుత్వం నుంచి అంగన్ వాడీకి పిల్లలకు, గర్భణీలకు చేరవలసిన గుడ్లు పక్కదారి పడుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు.దీనిని అధికారులు గుర్తించాలని కోరుతున్నారు.అతనికి ఎవరు విక్రయించారో తెలుసుకోవాలని కోరారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగాఎమ్మెస్సార్ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు యాదవ్




ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పిసిసి అధ్యక్షులు కీర్తిశేషులు ఎం సత్యనారాయణ రావు (ఎమ్మెస్సార్) వర్ధంతి జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది వారు 1969 ప్రత్యేక తెలంగాణ పోరాటంలో కీలకపాత్ర పోషించారు 71 లో కరీంనగర్ లోక్సభ నియోజకవర్గం నుండి పోటీ చేసి ఎంపీగా వరుసగా మూడు పర్యాయాలు ఎంపిక గెలిచారు 1983 వరకు ఏఐసిసి ప్రధాన కార్యదర్శిగా ఉన్న 85 నుండి 88 వరకు సుప్రీంకోర్టు లో సీనియర్ కౌన్సిల్ గా పని చేశారు 1990 నుండి 94 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ చైర్మన్గా బాధ్యతలు నిర్వహించారు ఇలా వారు ఎన్నో పదవులను అధిరోహించి జిల్లాలో అటు రాష్ట్రంలో దేశ రాజకీయాలు కీలకపాత్ర వహించిన ఉద్దండోడు ఎమ్మెస్సార్ అని చెప్పక తప్పదు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ గూడెం సారంగపాణి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వరరావు లింగారావు రామకృష్ణ చిన్నింటి నాగేంద్ర అశోక్ పాతకాల ప్రవీణ్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలి వెళ్ళిన పార్టీ శ్రేణులు

ప్రజా గొంతుక ఎలిగేడు

ఆదివారం వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించే టీఆర్ఎస్ రజతోత్సవ సభకు మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ జెండాను ఆవిష్కరించి సభకు తరలి వెళ్లారు టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి మాజీ ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్రావు లు జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిఆర్ఎస్ గెలుపు ఖాయం అన్నారు ప్రజలు కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండయ్య బద్దం తిరుపతిరెడ్డి బాసంపెల్లి రాజేశం సతీష్ మారం కొమురయ్య బసంపల్లి వినోద్ నేతరి పోచయ్య కవ్వంపల్లి బాపయ్య సాయి లక్ష్మణులతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లారు



# 1969 తొలి తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

జిల్లా అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మీనారాయణ ప్రజా గొంతుక న్యూస్,( ఏప్రిల్ 27)సూర్యాపేట:



1969 తొలి తెలంగాణ ఉద్యమ కారులను ప్రభుత్వం గుర్తించి వారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదుకోవాలని 1969 తొలి తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మీనారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ధర్నా నిర్వహించిన 1969 తొలి తెలంగాణ ఉద్యమ కారుల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆదివారం తెలంగాణ ఆనాటి తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో 369 మంది ప్రాణ త్యాగం చేశారని, అనేకమంది జైలు జీవితం గడిపారని గుర్తు చేశారు. 1969 తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించిన మర్రి చెన్నారెడ్డి పదవి వ్యామోహంతో ఉద్యమాన్ని నీరుగార్చాడని ఆవేదన వ్యక్తంచేశారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో ఆదుకుంటామని తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోలేదని విస్మయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఇంటి స్థలం, హెల్త్ కార్డులు, పెన్షన్, బస్సు పాస్ సౌకర్యం ఇతర రాష్ట్రాల కల్పించిన తరహాలో తొలి తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆనాటి ఉద్యమకారులు రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 3750 మంది మాత్రమే బ్రతికి ఉన్నారని ఆదుకోవాలని కోరుతూ ఇటీవల మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇతర నాయకులు మల్లు రవి, చెన్నారెడ్డిని కలిసి తమను ఆదుకోవాలని చెప్పామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మి నారాయణ జిల్లా కోశాధికారి నరేంద్రుని విద్యాసాగర్ రావు, ఉద్యమకారులు పాలవరపు వెంకటేశ్వర్లు డి, కిషన్ నాయక్ హజారి రంగయ్య, ఉన్నం సత్యనారాయణ, దయానంద్, కక్కిరేణి వెంకటేశ్వర్లు, బంధు రుద్రమ్మ, చిత్రం భద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.. కాశ్మీర్ లో అమరులైన టూరిస్టులకు సంతాపం తెలిపారు...

# ఓదెల మండల కేంద్రంలో ఆయుర్వేదిక్ హాస్పిటల్...

నరేంద్ర మోడీ కి పాలాభిషేకం ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



ఓదెల మండల కేంద్రంలో ని 40 సంవత్సరాల నుండి జగదంబ సెంటర్ దగ్గర ఉన్నటువంటి ఆయుర్వేదిక్ హాస్పిటల్ శిధిలా వ్యవస్థ కి చేరడంతో గ్రామ ప్రజల కోరిక మేరకు సెంట్రల్ గవర్నమెంట్ నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణలో ప్రతి జిల్లాలోఒక గ్రామనికి ఆయుర్వేదిక్ హాస్పిటల్ కి శాంక్షన్ ఇచ్చినట్టు మన ఓదెల గ్రామానికి కూడా సాంక్షన్ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లాలోని ఓదెల మండల కేంద్రంలోని ఓదెల గ్రామాన్ని ఎంచుకొని హాస్పిటల్ ఇవ్వడం తో గ్రామ ప్రజలు సంతోషం లో ఈ యొక్క హాస్పిటల్ సాంక్షన్ తో 100 సంవత్సరాల వరకు గ్రామ ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రజలు సంతోషం వ్యక్తం చేసారు ఆయుర్వేదిక్ హాస్పిటల్ కి దాదాపు 30 లక్షల రూపాయలతో కొత్త బిల్డింగ్ శాంక్షన్ ఇవ్వడం తో . దీనికి కృతజ్ఞత భావం తో ఓదెల మండల కేంద్రంలోని బిజెపి కార్యకర్తలు మరియు ఓదెల గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ కి పాలాభిషేకం చేయడం జరిగింది అలాగే సెంట్రల్ లో ఉన్నటువంటి బిజెపి గవర్నమెంట్ కి మరియు దీనికి కృషి చేసినటువంటి తెలంగాణ బిజెపి నాయకులకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఓదెల మండల బిజెపి ప్రధాన కార్యదర్శి తీర్థాల కుమారస్వామి మెరుగు సారంగం బీజేపీ యువ నాయకులు దాత రాకేష్ పటేల్ ఎ%శీ%బాడీ కుమార్ ఎంబడి మల్లేష్ వంగరి చందు రామినేని రాజేంద్రప్రసాద్ రాచర్ల అశోక్ శతల్ల కుమార్ నాగపురి రామచంద్రం క్యాతం సాయి కొక్కుల శ్రీకాంత్ చింతం సత్యనారాయణ ముంజల మహేందర్ సునీల్ గట్టు చరణ్ లేశెట్టి అఖిల్ ముద్దసాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# తొలి తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 27)సూర్యాపేట:

తొలి తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదని ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన అన్ని హామీలు వెంటనే అమలు చేయాలని 1969 తొలి తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మినారాయణ అన్నారు. శనివారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద 19 69 తొలి తెలంగాణ ఉద్యమకారులతో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలతో పాటు వారికి గౌరవ పెన్షన్, ఇండ్ల స్థలాలు, ఉచిత వైద్య సదుపాయంతో పాటు ఉచిత బస్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు.ఇప్పటికే చాలా మంది ఉద్యమకారులు ప్రాణలొదిలారని మిగిలి ఉన్న 3,750మంది ఉద్యమకారులతో కలసి రాష్ట్ర అధ్యక్షులు చక్రహరి రామరాజు ఆధ్వర్యంలో గన్ పార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించకుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తొలి తెలంగాణ ఉద్యమకారులు దేవత్ కిషన్ నాయక్, కక్కిరేణి వెంకన్న, వున్నం సత్యనారాయణ, హజారి రంగయ్య, కొల్లూరి రామారావు, బందు రుద్రమ్మ, చిత్రం భద్రమ్మ, బత్తుల మల్లమ్మ, ఓరుగంటి రాచమ్మ, నర్సింహ్మారావు, మున్నీబీ, జగిని దయానంద్, దుబ్బాక నర్సింహ్మారెడ్డి, మంగతాయారు. ఆదిలక్ష్మి, కుంట్ల నాగిరెడ్డి, శశిరేఖ, కన్యాకుమారి, పాలవరపు వెంకటేశ్వర్లు, అల్లుబెల్లి వెంకటరెడ్డి, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

ప్రజాగొంతుక,చౌడాపూర్:



మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామానికి చెందిన హరిజన్ మల్కమ్మ ఇల్లు కరెంటు షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమైంది.ఆదివారం మధ్యాహ్నం బాత్రూంలో ఉండగా ఇంట్లో షార్ట్ సర్క్య ఏర్పడి మంటలు పెద్దగా చెలరేగాయి.మంటలు పెద్ద ఎత్తున చిలరేగడంతో నిమిషాల వీధిలో ఇల్లు మొత్తం దగ్ధమైపోయింది.దాంతో ఇంట్లో దాచిన సుమారు రెండు లక్షల రూపాయల నగదుతో పాటు నిత్యావసర వస్తువులు,బట్టలు కాలి బూడిద అయ్యాయి.గత సంవత్సరము మల్కమ్మ భర్త బాలకిష్టయ్య మృతి చెందగా ఆమె తన ఇద్దరు కుమారులతో కలిసి ఇంట్లో నివాసం ఉండేది.భర్త మృతికి సంబంధించిన ఇటీవల వచ్చిన రైతు బీమా డబ్బులు సుమారు రెండు లక్షలు ఇంట్లో భద్రపరచగా అవి కూడా మంటల్లో కాలి బూడిద కావడంతో వారికి నిలువ నీడ లేకుండా పోయింది. సంఘటన గురించి తెలుసుకున్న గ్రామస్తులు అక్కడికి చేరుకుని మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినా అవి అదుపులోకి రాలేదు.ఈ విషయమై చాకల్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ శేఖర్ ఉన్నత అధికారులకు తెలుపగా వెంటనే చౌడపూర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లింగప్ప అక్కడికి చేరుకొని పంచనామా నిర్వహించి వారికి 50 కిలోల బియ్యం ప్రభుత్వపరంగా అందజేశారు.జరిగిన నష్టాన్ని అంచనా వేయడం జరిగిందని, నివేదికను అధికారులకు నివేదించి బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని ఆర్ఐ లింగప్ప తెలిపారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.. రజతోత్సవ సభకు భారీగా తరలిన గులాబీ సైన్యం

ప్రజాగొంతుక,చౌడాపూర్:





తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా ఉద్యమ సంస్థగా ఆవిర్భవించిన టీఆర్ఎస్ పార్టీ నేడు బీఆర్ఎస్ పార్టీగా రూపాంతరం చెంది.. లక్ష్యాన్ని సాధించి,తెలంగాణ రాష్ట్రం పురోగతి సాధించిన గులాబీ జెండా 25 వసంతాలు పూర్తిచేసుకుని తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుందన్నారు..భారత రాష్ట్ర సమితి 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చౌడాపూర్ మండలం లోని ఆయా ప్రాంతాల పార్టీల కార్యాలయాల్లో ఘనంగా జరిగాయి.అనంతరం ప్రాంతాల వారిగా సభకు పార్టీ శ్రేణులు,ప్రజలు భారీ సంఖ్యలో తరలివెళ్ళారు.చౌడాపూర్ మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా ఉద్యమ సంస్థగా ఆవిర్భవించిన టీఆర్ఎస్ పార్టీ నేడు బీఆర్ఎస్ పార్టీగా రూపాంతరం చెంది.. లక్ష్యాన్ని సాధించి,తెలంగాణ రాష్ట్రం పురోగతి సాధించిన గులాబీ జెండా 25 వసంతాలు పూర్తిచేసుకుని తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంది.కేసిఆర్ నాయకత్వంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.అనంతరం పలు గ్రామాల్లో గ్రామ పార్టీ అధ్యక్షులు జెండా ఆవిష్కరణలు చేశారు.అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు హాజరయ్యేందుకు చౌడాపూర్ మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు,ప్రజలు బయలుదేరారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ...ఉచిత మెగా వైద్య శిబిరం

శేరిలింగంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజాగొంతుక) :



చందానగర్ హుడాపేస్ %శ్రీశ్రీ% రెసిడెస్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ నందు మెడికవర్ చందానగర్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో ఎత్తు, బరువు, కంటి,దంత, రక్తపోటు, షుగర్, పల్స్, ఈ.సీ.జీ., బీ. యం. డి. పలు పరీక్షలు నిర్వహించారు. వైద్యులు డాక్టర్ ఆదిత్య (జనరల్ ఫిజిషియన్), డాక్టర్ నవీన్(కొ డెంటల్), విజన్ ఐ కేర్ డాక్టర్ శిరీష తదితరులు వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ " మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పులవల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారు" అని అన్నారు. " ఆరోగ్యమే మహాభాగ్యం" కావున, కొన్ని జాగ్రత్తలు తీసుకున్న యెడల మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరు నిత్యం వ్యాయామం, యోగ, ధ్యానము, నడక, కనీసం 40 నిమిషాలు చేయాలి. సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్, పాలు, పాల ఉత్పత్తులు, చేపలు, గ్రుడ్లు, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకొని, ఆరోగ్యం కాపాడుకోవాల ని తెలిపారు. " సాధ్యమైనంత మేరకు ఆల్కహాల్, పొగాకు, పొగాకు ఉత్పత్తులు, ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాల "ని తెలిపారు. " అనారోగ్యంగా ఉంటే, అశ్రద్ధ చేయకుండా, వెంటనే వైద్యులను సంప్రదించి, వారి సూచనలు, సలహాలు పాటించి, ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాల " ని సూచించారు. " మనం తీసుకొనే ఆహారం సమయ పాలన పాటించాల "ని తెలిపారు.ఈ కార్యక్రమం లో చందానగర్ హుడాకాలనీ పేస్ %శ్రీశ్రీ% వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రాజయ్య,రమణారెడ్డి, సిద్దిరాములు,రామరాజు, విద్యాసాగర్, రామిరెడ్డి, మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులుకొక్కుల జబర్ధన్, కౌడిన్యశ్రీ నందూరి వెంకటేశ్వరరాజు, పాలం శ్రీనివాస్, శివరామిరెడ్డి,పకీరయ్య, ఊరిటి వెంకటరావు, అలాగే హాస్పిటల్ ప్రతినిధి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# .వరంగల్ లో జరిగిన రజతోత్సవ సభను విజయవంతం చేసిన...

గద్వాల టిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు ఉద్యమాభి వందనాలు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27(ప్రజా గొంతుక):




నేడు 27-4-2025 న వరంగల్ లోని ఎల్కతుర్తిలో జరిగిన భారీ బహిరంగ సభకు గద్వాల నుండి పెద్ద ఎత్తున టిఆర్ఎస్ శ్రేణులు కదిలి వెళ్లాయి టిఆర్ఎస్ పార్టీ పుట్టి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పార్టీ ఘనంగా రజతోత్సవ వేడుకలను కనీవినీ ఎరగని రీతిలో ఘనంగా జరిగింది. గద్వాల నియోజకవర్గం నుండి అన్ని మండలాల నుండి పెద్ద ఎత్తున కదిలిన శ్రేణులు సభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు. కాంగ్రెస్ పార్టీ సంవత్సరం న్నర కాలంలోనే ప్రజల అభిమానాన్ని కోల్పోయిందని ఇచ్చిన హామీలను తుంగలోదొక్కి గతంలో జరిగిన అభివృద్ధిని చూసిన తెలంగాణ ప్రజలు తిరిగి మళ్లీ సారే రావాలి అంటూ రాష్ట్ర వ్యాప్తంగా కదం తొక్కారు. తెలంగాణలోని పల్లెలన్నీ వరంగల్ వైపే నడిచాయి దారులన్నీ ఎటు చూసినా గులాబీ శ్రేణుల సంబరాలతో అట్టుడికింది ప్రతి వాహనం గులాబీ జెండాను ఎగరేసుకుంటూ వరంగల్ కు వెళ్లి సభను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు మరోసారి ఉద్యమాభి వందనాలు మీ.. నాగరదొడ్డి వెంకట రాములుటిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు.

# అమరవీరుల త్యాగ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలి

యం సి పి ఐ (యు)రాష్ట్ర నాయకులు పి భాగ్యమ్మ
శేరిలింగంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజాగొంతుక) :




మియాపూర్ స్టాలిన్ నగర్ లో ఆదివారం సి పి ఐ (యు) కార్యాలయం లో పార్టీ శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ కామ్రేడ్ దార లక్ష్మీ అధ్యక్షతన నిర్వహించారు. పార్టీ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ అమరవీరుల-అమర జీవుల చిత్రపటాన్ని పూలమాల లేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పార్టీ గ్రేటర్ హైదరాబాద్ నాయకులు కర్ర దానయ్య పి భాగ్యమ్మ మాట్లాడుతూ ఆనాడు కామ్రేడ్ ఓంకార్ నాయకత్వంలో అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించారు. వారి ఉద్యమ స్ఫూర్తితో యం సిపిఐ(యు) పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి అమరజీవి తాండ్ర కుమార్ హైదరాబాద్ పట్టణ ప్రాంతానికి వచ్చిన పేద ప్రజలను ఇండ్లు లేని బడుగు బలహీన వర్గాలను సమీకరించి ఎర్ర జెండాను ముందు పెట్టి అనేక ప్రజా ఉద్యమాలు చేసి పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇచ్చేవరకు అనేక ప్రజా పోరాటాలు చేసిన గొప్ప నాయకుడు అది ఓర్వలేక దోపిడి వర్గ పాలకులు ప్రజా ఉద్యమాలపై కక్షగట్టి తాండ్ర కుమార్ పై అనేక కేసులు పెట్టి చిత్ర హింసలకు పాల్పడ్డారు. అలాగే వరంగల్ లో అనేక ప్రాంతాలలో యం సి పి ఐ (యు) పార్టీ ఆణిముత్యాలు లాంటి నాయకులను హత్య చేశారు. భౌతికంగా వారు దూరమైన, అమరవీరుల త్యాగాలు స్ఫూర్తితో వారి త్యాగాలు వృధా కాకుండా దోపిడి వర్గ నిర్మూలన కోసం ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ నాయకులు నాగభూషణ్, ఎం రాణి, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# జోగులాంబ గద్వాల జిల్లా

జిల్లా కేంద్రంలో అసోసియేషన్ కమిటీ హాల్ లో తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రెండవసారి ఎన్నికైన సందర్భంగా మరియు జోగులాంబ గద్వాల జిల్లాకు వచ్చిన సందర్భంగా చంద్రశేఖర్ గారిని శాలువా మెమొంటోతో సన్మానించిన గద్వాల జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అధ్యక్షుడు ఎస్ ఎస్ శేఖర్. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం నరసింహయ్య శెట్టి, మరియు గద్వాల జిల్లా ఉపాధ్యక్షులు కొంకతి వెంకటేష్, సీనియర్ ఫోటోగ్రాఫర్స్ సిద్ధప్ప, పెద్ద బీచుపల్లి, రాజు, నరేష్, గౌస్, అంజి , మస్తాన్, వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.



# అంజన్న ను దర్శించుకున్న భద్రాచలం ఆలయ ఈవో

ప్రజా గొంతుక /మల్యాల మల్యాల మండలం కొండగట్టు అంజన్న ను భద్రాచలం ఆలయ కార్యాలయం అధికారి రమాదేవి దంపతులు ఆదివారం శ్రీ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మహా మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు.ఆలయ పర్యవేక్షకులు సునీల్, హరినాథ్, శాలువతో సత్కరించి లడ్డు ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 121వ "మన్ కి బాత్"కార్యక్రమాన్ని వీక్షించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజాగొంతుక) :



ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న మన ప్రియతమ భారత ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ 121 వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్‌రామ్‌గూడలో గల గచ్చిబౌలి డివిజన్ బీజేపీ పార్టీ కార్యాలయంలో గచ్చిబౌలి డివిజన్ నాయకులు, బూత్ కమిటి సభ్యులు కార్యకర్తలు తో కలిసి కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి వీక్షించారు.అనంతరం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రసంగాన్ని శ్రద్ధగా ఆలకించారు.పహల్గామ్ ఉగ్రదాడిపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ ఉగ్ర దాడి వెనుక ఉన్నవారికి కఠిన శిక్ష తప్పదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి భారతీయుడి రక్తం మరుగుతోందని పేర్కొన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో 140 కోట్ల భారతీయుల బలం మనకు ఉందని, ఈ పోరులో అందరూ కలిసి పోరాడాలని ఆయన పిలుపు ఇచ్చారు. ప్రపంచం మొత్తం మనవైపే ఉందని, ఈ దాడి మన సంస్కృతి, విలువలు మరియు మానవత్వం పై కూడా దాడి చేసినట్లు, భారతీయులుగా మనం ఎప్పటికీ శాంతియుత జీవితం కోరుకుంటామని, కానీ ఇలాంటి ఘటనలు మన ఉద్దేశ్యాన్ని మరింత బలపరచుతాయన్నారు. ఇలాంటి ఘటనలు మన దేశంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మరింత బలమైన ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని, ఈ దాడులను అంతర్జాతీయంగా ఖండించిన ఆయన, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని దేశాలను ఉగ్రవాదంపై పోరాటం కోసం మన ప్రస్థానం తో చేరాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదాన్ని అరికట్టడంలో మరింత సమర్థవంతంగా మారేలా ప్రేరేపిస్తుందని, భారతదేశం ఈ సంక్షోభానికి ప్రతిస్పందించడంలో ఆత్మవిశ్వాసం కలిగిన ఒక సమర్థ దేశంగా నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ సీనియర్ నాయకులు వసంత కుమార్ యాదవ్,నరసింహ రావు,వరలక్ష్మి ధీరజ్,రంజిత్ పూరి, శ్రీకాంత్ రెడ్డి, బబ్లు సింగ్, గోపాల్,బూత్ కమిటి సభ్యులు,డివిజన్ నాయకులు, మహిళ నాయకురాలు,కార్యకర్తలు స్థానిక నేతలు,తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజాగొంతుక) : గచ్చిబౌలి డివిజన్ గౌలీ దొడ్డిలో రాహుల్ చాతి ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మేఘ వైద్య శిబిరాన్ని రవికుమార్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించారు. నిరుపేదలు మెరుగైన వైద్యం చేయించుకోవాలంటే కార్పొరేట్ ఆసుపత్రులలో డబ్బులు వెచ్చించి వైద్యం చేయించుకునే స్థితిలో లేక చాలామంది పేదవారు ప్రాణాలు కోల్పోతున్నారని తెలుపుతూ ఇలాంటి హాస్పిటల్ లు ముందుకు వచ్చి ఉచిత టెస్టులు, ఉచితంగా మందులు పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్యం అందిస్తున్న రాహుల్ ఆస్పత్రి యజమాన్యాన్ని అభినందిస్తూ ఈ ఉచిత వైద్య క్యాంపులో బీపీ, షుగర్, లివర్ టెస్ట్ కిడ్నీ టెస్ట్, కొలెస్ట్రాల్, ఐరన్ టెస్ట్ లాంటి ఉచితంగా టెస్టులు చేసి వాటికి అనుగుణంగా మందులు అందిస్తున్నారు కావున స్థానిక పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన హాస్పటల్ చైర్మన్ రాహుల్ గారిని వారి యొక్క సతీమణి నీలిమ, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ సత్యనారాయణ రాజు ని అభినందిస్తూ ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు సీతారామరాజు, కృష్ణరాజు , రమా, శోభ, వినయ్ ,శ్రీనివాస్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామంలో పిట్టల నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనో ధైర్యం చెప్పి అంత్యక్రియలకు గాను 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్. ఈ కార్యక్రమంలో మల్గ సిద్ధిరాములు యాట రామచంద్రయ్య కనకయ్య తేలు శ్రీనివాస్ ఇటికాల అభినయ్ పసుల రమేష్ పసుల కనకయ్య పరశురాములు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# అంత్యక్రియలకు ఆపద బాంధవుడిసహాయం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలో పిట్టల నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు సామాజిక వేత్త జంగిటి విద్యానాథ్ దృష్టికి తీసుకెళ్లగానే స్పందించిన అయన పంపించిన 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని..స్థానిక కాంగ్రెస్ నాయకులు మృతురాలు కుటుంబాన్ని పరామర్శించి వారికి మనో ధైర్యం చెప్పి అంత్యక్రియలకు నిమిత్తంలి5000లి ఐదు వేల రూపాయలు అందించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ వేముల వెంకట్ గౌడ్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు గుత్తి సిద్దిరాములు, పిట్టల ఇస్తారీ, పిట్టల బిక్షపతి, కూరాం భాస్కర్,కూరాం కనకయ్య,కొంక కనకరాజు,యాట మహేందర్ కొప్పురపు రమేష్ రెడ్డి,పసుల రాంబాబు, తేలు భైరయ్య, పసుల వీరయ్య, పసుల పర్శరాములు,తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

శేరిలింగంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజాగొంతుక) :




వరంగల్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి కార్యకర్తలు, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాళ్ల తో కలిసి భారీ సంఖ్యలో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా తరలివెళ్లారు. అంతకు ముందు ఖాజాగూడలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం భారీ జన సందోహంతో డప్పుల చప్పుళ్లతో , బాణసంచా కాల్చుకుంటూ భారీ ఎత్తున సభకు తరలివెళ్లారు.ఈ సందర్భంగా కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసిఆర్ కోసం ప్రజలంతా ఎదురు చూస్తున్నారాని, అతి త్వరలో మళ్ళీ రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో గచ్చిబౌలి డివిజన్, కొండాపూర్ డివిజన్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, తెలంగాణ ఉద్యమ కారులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.